సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/
www.twitter.com
/leaderramanamurthy/

గురువారం • 22 మార్చి 2018 । సంపుటి : 20 సంచిక : 234 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

రైల్వే జోన్‌కై...



రైల్వే జోన్ కోసం వారం రోజులపాటు సీపీఎం నిర్వహిస్తున్న పాదయాత్రలో భాగంగా బుధవారం మద్దిలపాలెం నుండి ప్రారంభమైన కార్యక్రమంలో నృత్యాలు చేస్తూ పాల్గొన్న మహిళలు - ఫోటోగ్రాఫర్, విశాఖపట్నం

విద్యార్థి ప్రాణానికి వెల







- "గీత" దాటిన రిజిస్ట్రార్
- వర్సిటీ తరుపున బాధిత తండ్రితో రాయ'భేరం"
- ఘాటుగా స్పందించిన రిషి తండ్రి భాస్కర్

విశాఖక్రైం, న్యూస్‌లీడర్ : విద్యార్థి రిషి కుమార్ (19) మృతి విషయంలో గీతం విశ్వవిద్యాలయం యాజమాన్యంపై ఉచ్చు బిగుస్తుండడంతో ఆత్మరక్షణకు పావులు కదుపుతోంది. చట్టాన్ని తమ చుట్టంగా చేసుకొని, అధికార, అంగ బలంతో అన్ని దారులు మూసేలా యత్నించిన యాజమాన్యం, వర్సిటీలో జరిగిన ఈ సంఘటనపై నాలుగు గోడలకే పరిమితం అయ్యే విధంగా విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. అయితే రిషి మృతి విషయంలో నిజాలు వెల్లడి అయ్యేంతవరకు తాను వెనక్కు తగ్గేది లేదంటూ తండ్రి భాస్కర్ పట్టుబిగుస్తుండడంతో ఇప్పుడు యాజమాన్యం ఆయన్ని సైతం వంచించే విధంగా, కేసును పక్కదోవపట్టించే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. గత ఏడాది డిశంబరు ఆరో తేదీన గీతం విశ్వవిద్యాలయం భి.ఫార్మశీ విద్యార్థి రిషి మృతి కేసు మిస్టరీగా మారిన విషయం తెలిసిందే. అయితే ఇది ఆత్మహత్య కాదు, హత్యేనంటూ ఆయన తండ్రి భాస్కర్ ఆరోపిస్తున్నారు. గీతం యాజమాన్యం కూడా రిషి మృతిపై పొంతనలేని ప్రకటనలు చేసింది. గీతంలో తన కుమారుడికి జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదని, అందుకే దీనిపై విచారణ జరగాలని డిమాండ్ చేస్తున్నట్లు రిషి తండ్రి భాస్కర్ వెల్లడించారు. అయితే భాస్కర్ నోరు కూడా నొక్కేయడానికి గీతం ప్రయత్నిస్తోంది. రిషి తండ్రి ఇప్పటికే ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. మానవ హక్కుల సంఘానికి కూడా నివేదించారు. అయితే ఆది నుండి రిషి కేసు విషయంలో యాజమాన్యం తప్పించుకునే యత్నం చేస్తున్న విషయం తెలిసిందే. ఆ రోజు విద్యార్థి మద్యం సేవించి వర్సిటీకి వచ్చారంటూ గీతం విద్యాలయ వర్గాలు ఆయన తండ్రికి సమాచారం ఇవ్వడం, అయితే పోస్టుమార్టంలో మాత్రం ఆయన మద్యం సేవించలేదని స్పష్టం కావడంతో యాజమాన్యం డొల్లతనం బయటపడింది. వర్సిటీలో ఎప్పటి నుంచో డ్రగ్స్ వ్యవహారం వుండడం, దీనిపై రిషి సైతం తన తండ్రి దృష్టికి అప్పుడప్పుడు తీసుకువెళ్తుండేవారు కూడా. అయితే సరస్వతీ నిలయంలో డ్రగ్స్ వ్యవహారాన్ని వ్యతిరేకించిన తన కుమారుడు యాజమాన్యం మిగతా 2లో ▶

ప్రేమ జంట ఆత్మహత్య



విశాఖ(క్రైం), న్యూస్‌లీడర్ : ఆనందపురం మండలం గుడిలోవ పాఠశాలకు సమీపంలోని జీడితోటలో బుధవారం ప్రేమ జంట ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఈ ప్రాంతంలో విషాధాన్ని నింపింది. ప్రేమికులైన బంటురేవతి, యర్రంశెట్టి రమణాజీ (హరిబాబు)గా గుర్తించారు. రేవతి స్వగ్రామం రోలుగుంట మండలం కొవ్వూరు. వీరుద్దరూ ఈ నెల 17 వ తేదీ నుండి కనిపించడం లేదంటూ ఈ నెల 19 న నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్లో వారి బంధువులు ఫిర్యాదు చేశారు. అయితే వారి ఆచూకీ తెలుసుకునేలోగా ఈ ఘోరం జరిగిపోయింది. ప్రేమికులు ఆత్మహత్య చేసుకున్న ప్రాంతంలో ఏ పీ 31 డివి 8932 పల్సర్ బైక్ బాగ్ నాలుగు సెల్ ఫోన్లు లభ్యం ఆనందపురం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైసీపీది లాలూచి రాజకీయం

టీడీపీది 5కోట్ల ప్రజల అవిశ్వాసం
విభజనతో రాష్ట్రం 20ఏళ్లు వెనక్కి పోయింది
ఎంపీలతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్



తిరుపతి : మనవడి పుట్టినరోజు సందర్భంగా తిరుపతిలో ఉన్నప్పటికీ ఢిల్లీ పరిణామాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిశిత దృష్టి సారించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమస్యలు జాతీయ స్థాయి అంశంగా మారాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తిరుపతి నుంచే బుధవారం ఉదయం పార్టీ ఎంపీలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, అసెంబ్లీ వ్యూహ కమిటి ప్రతినిధులు ఈ టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. తిరుపతిలో ఉన్నప్పటికీ దిల్లీ పరిణామాలపై సీఎం మిగతా 2లో ▶

స్టేట్ వర్సిటీల్లో ఏయూ టాప్

- అభివృద్ధికి మరింత స్వేచ్ఛ
- యూజీసీ స్వయంప్రతిపత్తి
- నూతన కోర్సులు, పరిశోధన, విద్యాభివృద్ధికి బాటలు
- నాక్ సర్వేలో నంబర్ 1 కేటగిరీ
- దేశవ్యాప్తంగా 60 ఉన్నత విద్యా సంస్థలు ఎంపిక
- ప్రకటించిన కేంద్ర మంత్రి జవదేకర్
- చరిత్రలోనే ఇది తొలిసారి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రతిష్టాత్మకమైన ఆంధ్రవిశ్వకళాపరిషత్ (ఏయూ) ప్రాధాన్యత మరింత పెరిగింది. ఇప్పటికే ఉత్తమ విద్యా ప్రమాణాలు, పరిశోధనలు,పలు కోర్సులతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు బాసిల్లుతుండగా, ఎందరో మిగతా 2లో ▶


షరా మామూలు..

పార్లమెంటు ఉభయసభలు వాయిదా



దిల్లీ: ఊహించిందే మళ్లీ జరిగింది. టీడీపీ, వైసీపీలు ప్రవేశపెట్టిన అవిశ్వాసాన్ని చర్చకు స్వీకరించలేమని లోక్ సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రకటించారు. అంతకు ముందు అవిశ్వాస తీర్మానాలను ఆమె చదివి వినిపించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్, అన్నాడీఎంకే ఎంపీలు వెల్ లోకి దూసుకెళ్లి ఆందోళనలు చేపట్టారు. సభను సజావుగా నడిపేందుకు సహకరించాలని స్పీకర్ పదేపదే విన్నవించారు. మరోపక్క, కాంగ్రెస్ నేతలు కూడా మాట్లాడుతూ, సభను కొనసాగించేందుకు సహకరించాలని కోరారు. అయినా ఆ రెండు పార్టీల ఎంపీలు తమ నిరసన కార్యక్రమాలను ఆపలేదు. దీంతో, సభ ఆర్డర్ లో లేదని... ఇలాంటి పరిస్థితుల్లో అవిశ్వాసానికి మద్దతు పలుకుతున్న 50 మందిని లెక్కపెట్టడం కష్టం అని మిగతా 2లో ▶

వీళ్ళు లేకపోతే దేవుడి పెళ్లి జరగదట



సింహాచలం, న్యూస్‌లీడర్: చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లు శ్రీనివాసాచార్యులు మరొక కొత్త కోణాన్ని తెరపైకి తీసుకువచ్చాడని సింహగిరి వైధికులే పేర్కొంటున్నారు. తనను దేవాదాయ శాఖ అధికారులెవరైనా సస్పెండ్ చేసినా తనపై శాఖాపరమైన చర్యలు చేపట్టినా తాను ప్రధాన అర్చకుడిని (ఇన్‌ఛార్జి) కావడంతో ఆలయంలో స్వామికి జరిగే నిత్య ఆరాధనలు, భోగాలు నిలిపివేసే ప్రమాదం వుందని ఉన్నతాధికారులను యూనియన్ నాయకుడు ఇతర మత పెద్దల చేత భయపించినట్లుగా తెలుస్తోంది. అయితే ఈ విషయంలో మరో వర్గం స్వామికి రేపు జరగబోయే కల్యాణ, చందన మిగతా 7లో ▶

జగమేమాయ!



స్టూడెంట్స్‌లో డిజిటల్ విద్య పట్ల అవగాహన కల్పిద్దామనే తప్ప.. నాకు ఏ దురుద్దేశ్యం లేదు సార్..!

అకట... నీటికి కటకట



- జలాశయాల్లో తగ్గుతున్న నీటి మట్టాలు
- సరఫరాకు ఢోకాలేదంటున్న అధికారులు
- క్షేత్రస్థాయిలో మాత్రం జనం దాహం కేకలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నగర ప్రజలకు వేసవిలో నీటి కష్టాలు శాపంలా మారింది.నీటి సరఫరాకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా, అనేక ప్రాజెక్ట్‌లు ద్వారా నీటిని తెచ్చుకుంటున్నా నగర ప్రజల అవసరాలను మాత్రం తీర్చలేకపోతు న్నారు. ఫలి తంగా వేసవి కాలంమంటే నగర జనం భయపడే పరిస్థితులు దాపురించాయి. అయితే అప్పుడెప్పుడో నడివేసవిలో వస్తాయనుకున్న కష్టాలు ఆరంభంలోనే దాపురించడంతో నగర ప్రజలకు దిక్కుతోచని పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయి. వేసవిలో నీటి సమస్యను అధిగమించడానికి సమ్మర్ యాక్షన్‌ప్లాన్ అమలు చేస్తున్నామంటూ చెప్పుకొస్తున్న అధికారులు మరి ఆ ప్లాన్ ఎక్కడ అమలు చేస్తున్నారన్నది ఎవరికీ అంతుపట్టడం లేదు. ముఖ్యంగా మహావిశాఖనగరపాలక సంస్థ గోదావరి, ఏలేరు, మిగతా 7లో ▶

త్వరలో హెచ్1-బీ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం



వాషింగ్టన్ : అమెరికాలో హెచ్1-బీ వీసా దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఏప్రిల్ 2వ తేదీ నుంచి హెచ్1-బీ వీసా దర ఖాస్తులు స్వీకరిస్తామని అమెరికా పౌర వలస సేవల విభాగం (యూఎస్‌సీఐఎస్) వెల్లడించింది. అలాగే హెచ్1-బీ వీసా దరఖాస్తుల ప్రీమియం ప్రాసెసింగ్‌ను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. 2019 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రీమియం ప్రాసెసింగ్ రద్దు చేస్తున్నట్లు తెలిపింది. భారతీయ ఐటీ నిపుణులు ఎక్కువగా ఈ వీసాల ద్వారా అమెరికా వెళ్తుంటారు. హెచ్1-బీ మిగతా 7లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | గురువారం 22-3-2018

Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | **5% GST EXTRA**

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)
11377 8/3-8/4

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300
11137 11/2 - 12/8




LOANS..LOANS
వ్యాపారం/చదువు/పెళ్ళి అవసరాలకు 5 Crores వరకు House/Flat/ Vuda Sites పై Mortgage Loans. House/Flat/Site కొనుగోలు కొరకు Loans. Income tax లేనివారు Cibil Problem వున్నవారు కూడా సం॥
91330 19488
11384 13/3 - 15/4



WANTED
Freshers or 1 Year Experience Male/Female Nurses to Work in Hospitals
9394745566, 9396745566
11352 20/2-22/3

ఉద్యోగావకాశాలు
బ్యాంకుకు సంబంధించిన ఆఫీసులో పార్ట్ /ఫుల్‌టైం పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం 10 వేలు నుండి బస్ పాస్+మొబైల్ బిల్
8142485443, 8919992357
11354 21/2-23/3



RAMANUJAN & RAMAN
Opp.R.T.C. Complex, Visakhapatnam
98850 80592
2018 IIT-NEET-BITSAT-EAMCET CRASH COURSE COACHING
11100 20/3 - 27/3

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏసీ వారిచే
ఎన్.ఏ.డి. జంక్షన్, వైజాగ్.
అతితక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్ ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్. హోటల్‌లో రూ. 79/-లకే 30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970
11338 11/2 - 12/8

PLOT FOR SALE
పైడి-భీమవరం హైవే ఫేసింగ్ శ్రీ మిత్ర ఉడా 90 గజాలు నార్త్ ఐట్ అమ్మకమునకు కలదు.
97045 45144
90308 43884
11454 20/3 - 27/3

OLD AC BUYING
More Value any old A/C 4000 to 5000 below 5 years A/C 6000 TO 12000 any Un Condition A/C 2500/- to 3000/- Towers A/C Package A/C Units buying only.
95509 53369
11380 9/3 - 11/4

LOANS..LOANS
గృహ, కమర్షియల్ బిల్డింగ్ కొనుట లేదా నిర్మించుట లేదా తనఖాపై, స్థలం, పొలం తనఖాపై, టేకోవర్+టాపాప్, ఇండస్ట్రీస్, ప్రాజెక్ట్స్, స్కూల్స్, హాస్పటల్స్, OD, టర్మ్‌లోన్ ఏదైనా upto 5cr Cibil Problem ఉన్నా ITR లేకున్నా సంప్రదించండి.
79890 77965
11091 10/3 - 12/4

కావలెను
A/C సెల్ షాపులో పనిచేయుటకు యువతీ/యువకులు, సేల్స్‌మెన్స్, సెల్‌ఫోన్లు రిపేరు చేయుటకు మెకానిక్-సాఫ్ట్‌వేర్ డౌన్‌లోడ్ చేయుటకు కావలెను. జీతం : 6 - 10 వేలు
డాబాగార్డెన్స్, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం.
9848292912, 0891-2535609
11509 15/3-22/3

కావలెను
SVS రెస్టారెంట్, ఊర్వశి జంక్షన్ కంచరపాలెం నందు పనిచేయుటకు వెయిటర్స్ పార్శిల్ బోయ్స్ / గర్ల్స్ కావలెను.
9642123143
11452 19/3-26/3

కావలెను
మా సంస్థలో పనిచేయుటకు తెలుగులో ధారాళంగా మాట్లాడే అమ్మాయిలు, చేతి వ్రాత అందంగా వ్రాయగలిగే అబ్బాయిలు అర్జెంటుగా కావలెను.
93916 66266
11389 16/3-24/3

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999
11451 19/3-3/4

BUSINESS OFFER
MLM లీడర్స్‌కు ఆహ్వానం కేవలం రూ.1500/-లతో గోవా యాత్ర మరియు ప్రతి రోజూ రూ.400/- నుండి రూ.3000/- ఆపైన రూ.9000/- వరకు సంపాదించుకునే అవకాశం.
www.infitourism.com
85005 09034, 77992 19789
11089 9/3 - 25/3

HOUSE FOR SALE
2BHK, 2nd Floor (Group House) 820 Sft. Bread New @ Mindi/Highway నుండి 1 కి॥మీ దూరంలో అమ్మకమునకు కలదు.
70362 95699
11512 20/3 - 27/3

TRADING
Commodity మార్కెట్‌లో పెట్టుబడి పెట్టి మీ పెట్టుబడి పై 15% to 20 %. ప్రతి నెల సంపాదించుకునే అవకాశం. మినిమం పెట్టుబడి 5000/-
1. FreeTrading A/c with Mobile App
2. Free Trading & Training
3. 100% Guarented Returns
70363 99399
63011 82606
11373 6/3-8/4

BUSINESS OFFER
NBFC (నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ)లో రిజిష్టర్ అయిన NEW SHOP కంపెనీలో కేవలం రూ॥ 1092/-లతో మెంబర్‌షిప్ పొందడం ద్వారా లక్షలు సంపాదించవచ్చు. అందరూ అర్హులే. ఫ్రీ ట్రైనింగ్ కలదు.
9581528420, 7330837549
11096 15/3-23/3

ఉద్యోగ అవకాశం
ప్రముఖ కార్పోరేట్ సంస్థలో పనిచేయుటకు మేనేజర్స్/మేనేజర్ ట్రైనీలు కావలెను. ఉద్యోగులు, రిటైర్డ్ పర్సన్స్, వ్యాపార అనుభవం గలవారు అర్హులు. 30+, M/F, Part/Full Time. అధిక ఆదాయం.
9440559401, 8790511431
11510 15/3-16/4

కావలెను
పెందుర్తి, అక్కయ్యపాలెం, సీతమ్మధార, హెచ్.బి కోలనీ, సిరిపురం జంక్షన్, కూర్మన్నపాలెం, డాబాగార్డెన్స్, శ్రీకాకుళంలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8గం॥డ్యూటీ, ఆదివారం శెలవు.
11511 17/3-25/3

కావలెను
ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన
- సౌత్ ఇండియన్ నాన్‌వెజ్ కుక్స్
- కెప్టెన్స్
- వెయిటర్స్ మరియు
- బాయ్స్

కావలెను.
రామ్‌నగర్, వైజాగ్.
76740 13315
11388 16/3-22/3

ఆర్యవైశ్య యువజన సంఘం
వధూ వరుల పరిచయ మహా వేదిక
తేది : 1-4-2018 ఆదివారం
వేదిక : కళాభారతి ఎ.సి ఆడిటోరియం
మద్దిలపాలెం, విశాఖపట్నం
వివరాలకు సంప్రదించండి :
92468 00766
93931 02766
92475 87818
94401 02899
11082 7/3-23/3

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759
11383 12/3 - 12/4

కావలెను
విక్రాంత్ సెక్యూరిటీ
అచ్యుతాపురం బ్రాండెక్స్ నందు సెక్యూరిటీ గార్డుగా పనిచేయుటకు స్త్రీ / పురుషులు కావలెను. అనుభవం మరియు ఇంగ్లీషులో మాట్లాడగలిగిన సూపర్ వైజర్స్ కావలెను. డ్యూటీ : 8 గంటలు
యలమంచిలి, పరవాడ, అనకాపల్లి, అచ్యుతాపురం వారికి మాత్రమే ప్రాధాన్యత.
Venue : UM STUDIO & INTERNET
పూడిమడక రోడ్, అచ్యుతాపురం
91001 03012
86391 77096
11099 19/3-3/4

కావలెను
ద్వారకానగర్ మెస్‌లో పనిచేయుటకు అనుభవం గల సప్లయర్స్, వెజిటబుల్ కట్టర్స్ పుల్కా, చపాతీలో అనుభవం కలవారు కావలెను.
99124 62673
11390 17/3 - 24/3

కావలెను
ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెయిటర్స్ సూపర్‌వైజర్స్ దోస మాస్టర్లు కావలెను.
99491 76199
99499 96867
11387 14/3-22/3

మద్యపానం మానేయడం ఎలా?
బరువు పెరగడానికి / తగ్గడానికి
షుగర్, ఆస్తమా, గ్యాస్, జాయింట్ పెయిన్స్‌కు మందులు
- విశాఖపట్నం : హోటల్ దాక్షాయని, చావులమదుం జంక్షన్, రైల్వే స్టేషన్ రోడ్, ప్రతినెల 5,19 తేదీల్లో
- రాజమండ్రి : మెట్రో లాడ్జి, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతినెల 3,17 తేదీల్లో
- కాకినాడ : శ్రీ రామప్ప లాడ్జి, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతినెల 4,18 తేదీల్లో

ఆదివారం / పండగ శెలవులో కూడా మందులు అమ్మబడును
11450 17/3 - 25/3

LEASE/RENT
1000 Sft (Square Block) space for Rent/Lease at 3rd Floor, Road Facing @ Navaratna Jewel Square, Next to Vaibhav Jewelers, Dwarakanagar, Visakhapatnam.
Interested may contact :
91332 34447
95422 74447
11448 15/3-23/3

హోమియో
చర్మ,కీళ్ళు, గ్యాస్ట్రిక్, షుగర్, బిపి, ఉలిపిర్లు, థైరాయిడ్, కిడ్నీ, గర్భాశయ, మానసిక, శారీరక వ్యాధులు, ఎలర్జీ, ఆస్థమా మొదలగు దీర్ఘవ్యాధులకు
అభినందన
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజిస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

హోటల్ V పార్లర్
బుధవారం & ఆదివారం
(పార్శిల్ మాత్రమే)
1 చికెన్ బిర్యానీ
1 మటన్ బిర్యానీ
చికెన్ స్టార్టర్
కేవలం : రూ. 299/-
చైనీస్ కాంబో : వెజ్ ఫ్రైడ్‌రైస్ వెజ్ స్ప్రింగ్ రోల్ 250 మి.మీ. కూల్‌డ్రింక్ రూ.100/- లకే
చికెన్ ఫ్రైడ్‌రైస్ చికెన్ స్ప్రింగ్ రోల్ 250 మి.మీ. కూల్‌డ్రింక్ రూ.150/- లకే
ఇండియన్ కాంబో : వెజ్ బిర్యానీ+2 పుల్కా వెజ్ స్టార్టర్ వెజ్ కర్రీ+ పెరుగు అన్నం రూ.230/- లకే
చికెన్ బిర్యానీ+2 పుల్కా చికెన్ స్టార్టర్ చికెన్ కర్రీ పెరుగు అన్నం రూ.299/- లకే
RTC కాంప్లెక్స్ TO రామాటాకీస్ రోడ్ GVMC జోన్-2 కార్యాలయం ప్రక్కన
వైజాగ్. ఫోన్ : 88865 44961
11097 15/3-1/4

సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు
థైరాయిడ్ (T3T4TSH) లిపిడ్ ప్రొఫైల్, లివర్, కిడ్నీ, ఐరన్ డెఫిషియన్సీ, డయాబెటిక్ (HBA1C), హీమోగ్రామ్, ECG మొదలగు ముఖ్యమైన 65 ఆరోగ్య పరీక్షలు కేవలం రూ.1000/- మాత్రమే.
శ్రీ శ్రీనివాస డయాగ్నొస్టిక్ సెంటర్
సత్యం జంక్షన్ దగ్గరలో శివాలయం ఎదురుగా, నక్కవానిపాలెం, విశాఖపట్నం.
7382259417, 8639232623
11098 19/3-3/4

లీడర్
చదవండి ! చదివించండి!!

విద్యార్థి ప్రాణానికి వెల

(మొదటిపేజీ తరువాయి)

దృష్టికి తీసుకువెళ్లిన పాపాన తన తనయుడ్ని పొట్టన పెట్టుకున్నారంటూ రిషి తండ్రి వాదిస్తున్నారు. అయితే వర్సిటీ యాజమాన్యం మాత్రం ఈ కేసు నుండి ఎలాగోలా భయటపడేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ రిషి తండ్రి మాత్రం వెనక్కు తగ్గడం లేదు. చివరి వరకైనా పోరాడేందుకు సిద్దపడిన రిషి తండ్రి కేసు విషయంలో గట్టిగానే నిలబడుతున్నారు. దీంతో అన్ని శక్తులు ఒడ్డిన వర్సిటీ యాజమాన్యం చివరకు విద్యార్థి తండ్రిని తమ దారిలోకి తెచ్చుకోవడం ద్వారానే ఈ కేసు నుంచి బయటపడగలమని భావించినట్టు వుంది.... నేరుగా విద్యార్థి తండ్రి భాస్కర్‌కు గీతం వర్సిటీ రిజిస్ట్రార్ ఫోన్ చేసి ఒక కొలిక్కి వద్దామంటూ రాయ'భేరం' చేసినట్టు తెలిసింది. మీ డిమాండ్స్ ఏమిటి ? ఏమి కావాలో చెబితే.. సర్దుబాటు కూడా చేస్తామంటూ చెప్పడంతో విద్యార్థి తండ్రి భాస్కర్ నెత్తురు ఉడికింది. తనకు పుత్రసోకాన్ని మిగల్చడమే కాకుండా, కుమారుడు ప్రాణానికి వెలకడతారా ? అంటూ శివమెత్తారు. వర్సిటీ అధినేత, ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తిని తనతో లైన్‌లో కలిపితే అప్పుడు మాట్లాడతానంటూ భాస్కర్ ఫోన్ కట్ చేసినట్టు తెలియవచ్చింది. తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు వర్సిటీ యాజమాన్యం ఎంతటికైనా దిగజారుతుందనడానికి ఇదే తార్కాణం. రిషి మృతిపై అధికారయంత్రాంగం నిష్పక్షపాతంగా విచారించి నిజాలు తేల్చాలని, న్యాయాన్ని బతికించాలని పలువురు కోరుతున్నారు.

వైసీపీది లాలూచి రాజకీయం

(మొదటిపేజీ తరువాయి)

నిశిత దృష్టి సారించారు. ప్రజల కోసం పోరాడుతున్నాం... న్యాయం కోసం పోరాడుతున్నాం.... మన హక్కుల కోసం పోరాడుతున్నామని ఎంపీలకు ముఖ్యమంత్రి తెలిపారు. చివరి రోజు వరకు ఇదే స్ఫూర్తితో పోరాడాలని, కలిసికట్టుగా పనిచేయాలని, సంఘటితంగా ఉండాలని సూచించారు. ఆగస్ట్ సంక్షోభంలో 161 మంది ఎమ్మెల్యేలు ఒకే తాటిపై చివరిదాకా నిలిచి ఘన విజయం సాధించారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తి ఇప్పుడు ఎంపీలందరిలో కనిపించాలని, రాష్ట్రానికి న్యాయం జరిగేవరకు పోరాడాలని.. మనకు ఎవరిమీదా కోపం, ద్వేషం లేదన్నారు. 'కేంద్ర పెద్దలు చెప్పిన మాట నిలబెట్టుకోలేదు, పైపెచ్చు అన్యాయం చేశారనే భావన ప్రజల్లో ఉంది. భాజపా మినహా అన్ని పార్టీలు ఏపీ పట్ల సానుభూతిగా ఉండి మద్ధతు ఇస్తున్నాయి. ఇది స్ఫూర్తిదాయక సమయం. ఈ పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి. వైకాపాది లాలూచీ అవిశ్వాసం, తెదేపాది ఐదు కోట్ల ప్రజల అవిశ్వాసం. ఈ రెండింటికీ చాలా తేడా ఉంది. కొంతకాలంగా తెదేపాపై భాజపా అనుమానం పెంచుకుంది. జాతీయ రాజకీయాల పట్ల నాకు ఆసక్తి లేదన్నా వాళ్లు నమ్మడం లేదు. అందుకే రాష్ట్రపతి ఎన్నికల్లో భాజపా అవసరం లేకున్నా వైసీపీ మద్ధతు తీసుకుంది. నాలుగేళ్లు ఎదురుచూశాం. ఆఖరి బడ్జెట్లో కూడా మనకు న్యాయం జరగలేదు. దీంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, తీవ్ర ఆగ్రహం పెల్లుబికింది. ఏపికి జరిగిన అన్యాయంపై దేశ విదేశాల్లోని తెలుగువారిలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఇతర రాష్ట్రాల్లోని తెలుగువారు కూడా ఈ అన్యాయాన్ని నిరసిస్తున్నారు. ఎంపీలందరూ సంఘటితంగా పోరాడాలి. ఒకే స్ఫూర్తితో పనిచేయాలి. 5కోట్ల ప్రజల మనోభావాలను ప్రతిబింబించాలి. ఎట్టి పరిస్థితుల్లో అవిశ్వాసం నోటీసును అనుమతించాల్సిందే. మరొక ప్రత్యామ్నాయం ఎన్డీఏ ప్రభుత్వానికి లేదు. వాయిదాలు వేసుకుంటూ పోతే ప్రజలు మరింత ఆగ్రహానికి గురవుతారు. అవిశ్వాసంపై చర్చకు అందరూ సన్నద్ధం కావాలి. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఎలుగెత్తాలి. చట్టంలోని 19 అంశాలు, పార్లమెంటులో ఇచ్చిన హామీలన్నీ అమలుచేయాల్సిందే. అరుణ్ జైట్లీ ప్రెస్ మీట్ ప్రజల్లోకి బలంగా వెళ్లింది. దేశ రక్షణ, సైన్యం నిధులు అడిగామనడం ప్రజల్లో ఆవేశం పెంచింది. అనేక అవకాశాలు ఇచ్చినా బాజపా వినియోగించుకోలేదు. అవిశ్వాసం పెట్టినవాళ్లకు పీఎంవోలో పనేంటి? విజయసాయి రెడ్డిని ఫొటో తీస్తే పీఎంవో వాళ్లు మీడియాను గదమాయించడం ఏమిటి? ఒకవైపు అవిశ్వాసం నోటీసు ఇస్తారు.. మరోవైపు పీఎంవోలో ఉంటారు. అక్కడే వైసీపీ చిత్తశుద్ధి తెలిసిపోతోంది. వి20 ఏళ్ల అంతరం పూడాలంటే కేంద్రం ఎంతో తోడ్పాటు అందించాలి, వృద్ధిరేటులో తెలంగాణ కన్నా 2 శాతం ముందున్నాం. మంత్రులు రాజీనామా చేసినా స్పందించలేదు. ఎన్డీయే నుంచి వైదొలిగినా కదలిక లేదు. అవిశ్వాసం పెట్టినా చేయడం లేదు. కేంద్రం మొండిగా వ్యవహరించడం వెనుక వ్యూహం ఏమిటి. ఏ భరోసాతో ఏపీ పట్ల ఇంత కఠినంగా వ్యవహరిస్తోంది. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అర్థం చేసుకుం టున్నారు. మనం న్యాయం అడుగు తున్నాం. మన వద్ద సత్యం ఉంది' అని చంద్రబాబు అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత వై.ఎస్.చౌదరి ,ఎంపీ సీఎం రమేష్,టి.జి.వెంకటేష్, ప్రణాళికా మండలి ఉపాధ్యక్షులు కుటుంబరావు, శాసన సభ,శాసనమండలి చీఫ్ విప్ లు పల్లె రఘునాథ రెడ్డి,పయ్యావుల కేశవ్,లోక్ సభ,రాజ్యసభ సభ్యులు,అసెంబ్లీ వ్యూహ కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

స్టేట్ వర్సిటీల్లో ఏయూ టాప్

(మొదటిపేజీ తరువాయి)

మహానీయులను తయారుచేసిన ఘన చరిత్రను మూటకట్టుకుంది. ఈ నేపథ్యంలో వర్సిటీ మరింత అభివృద్ధి సాధించే విధంగా , మరింత స్వేచ్ఛను కలిగి వుండేలా తాజాగా కేంద్ర మానవ వనరులమంత్రిత్వశాఖ నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 60 ఉన్నత విద్యా సంస్థలకు యూజీసీ స్వయంప్రత్తి కలిగించింది.ఇందులో దేశవ్యాప్తంగా 52 విశ్వవిద్యాలయాలు, 5 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 21 రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, 24 డీమ్డ్ వర్సిటీలు, రెండు ప్రయివేటు విశ్వవిద్యాలయాలను ఎంపిక చేస్తూ కేంద్ర మానవ వనరులశాఖామంత్రి ప్రకాష్ జవదేకర్ జీవో జారీ చేశారు. దీని ప్రకారం ఆయా విద్యాలయాలు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) స్వయం ప్రతిపత్తిని కలిగివుండి, ప్రతి విషయానికి యూజీసీ నుంచి అనుమతులకు ఎదురుచూడకుండా పలు నిర్ణయాలను స్వయంగా తీసుకోవడంతో పాటు అమలు పరిచే విధంగా దోహదపడతాయి.దీంతో మరింత స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యాలయాల పురోగతికి బాటలు వేయవచ్చు.ముఖ్యంగా నూతన కోర్సులు, ఆఫ్ కేంపస్ సెంటర్లు, స్కిల్ డవలప్‌మెంట్ కోర్సులు,పరిశోధన పార్కులు, మరిన్ని నూతన కార్యక్రమాలను నిర్వహించుకునే వీలు కలుగుతుంది. అలాగే అధ్యాపకుల నియామకం,విద్యార్థుల సంఖ్య పెంపు, దూర విద్య,ఫ్యాకల్టీకి ప్రోత్సాహకాలు అందించే వీలుంది. ఈ నేపధ్యంలో కేటగిరీ వారీగా వీటిని కేటాయించారు. కేటగిరి వన్ కింద రెండు వర్సిటీలు, కేటగిరీ 2 కింద మూడు వర్సిటీలు , కేటగిరీ వన్ కింద 12 రాష్ట్ర వర్సిటీలు , కేటగిరి 2 కింద 9 వర్సిటీలు, కేటగిరి వన్ కింద 11 డీమ్డ్ వర్సిటీలు, కేటగిరి 2 కింద 12 వర్సిటీలు, కేటగిరి 2 కింద రెండు ప్రయివేటు విశ్వవిద్యాలయాలు, 8 అటానమస్ కళాశాలలను కేంద్ర మంత్రిత్వ శాఖ ఎంపిక చేసింది. ఈ సందర్భంగా నాక్ గణాంకాలు ప్రకారం కేటగిరీ వన్ కింద రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ఆంధ్రవిశ్వవిద్యాలయం 3.60 స్కోర్‌తో రాష్ట్రంలోనే నంబర్ వన్ వర్సిటీగా ఆంధ్రవిశ్వవిద్యాలయం నిలవడం గమనార్హం. ఇప్పటికే ఏయూ ఉన్నత విద్యా ప్రమాణాలతో పాటు పరిశోధనల్లో కూడా ఘననీయమైన ఫలితాలు సాధించిన విషయం విధితమే. ఇప్పటికే దేశ,విదేశాలకు చెందిన పలు విశ్వవిద్యాలయాలుతో ఎంఓయు కుదర్చుకోవడంతో పాటు, పలు విదేశీ కోర్సులను సైతం ఏయూలో ప్రవేశపెట్టడం జరిగింది. రక్షణ రంగంతో కూడా ఒప్పందాలు కుదుర్చుకుని మరింత ముందుకు సాగుతోంది. అంతర్జాతీయంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం పేరు ప్రఖ్యాతలు కలిగివుండడంతో పాటు అనేక విశ్వవిద్యాలయాలు ఏయూనే ఆదర్శంగా తీసుకుంటూ వున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు వర్సిటీకి మరింత స్వేచ్ఛ ఇచ్చేలా కేంద్ర మానవ వనరులమంత్రిత్వశాఖ నిర్ణయం తీసుకోవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమౌతోంది. యూజీసీ స్వయంప్రతిపత్తితో ఆంధ్రవిశ్వకళాపరిషత్ మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని, "విశ్వ'ఖ్యాతి గాంచుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఏయూ కోవలోనే మరికొన్ని వర్సిటీలు

ఏయూతో పాటు దేశంలో మొదటి కేటగిరిలో జాదవపూర్(కలకత్తా),అలగప్ప(కారైకూడి) నల్సర్ యూనివర్సిటీ ఆఫ్ లా(తెలంగాణ), సావిత్రిభాయ్ (పూనె),నేషనల్ లా యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ,ఉత్కల్ వర్సిటీ(భువనేశ్వర్), కురుక్షేత్ర వర్సిటీ (కురుక్షేత్ర),శ్రీ వెంకటేశ్వర (తిరుపతి), ఇస్మానియా (హైదరాబాద్), గురునానక్ విశ్వవిద్యాలయం(అమ్రిస్తార్)లు నిలిచాయి. అలాగే రెండో కేటగిరిలో యూనివర్సిటీ ఆఫ్ జమ్మూ, యూనివర్సిటీ ఆఫ్ మైసూర, పంజాబ్ వర్సిటీ, కాకతీయ వర్సిటీ, పంజాబ్ వర్సిటీ, రాజీవ్ గాంధీ లా వర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్, గురుజాంబేశ్వర్ వర్సిటీలు నిలిచాయి అలాగే కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో జవహర్‌లాల్ నెహ్రూ వర్సిటీ(ఢిల్లీ) 3.77, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ 3,72 స్కోర్‌తో ఫస్ట్ కేటగిరీ కింద నిలిచాయి. అలాగే బెనారస్ హిందీ విశ్వవిద్యాలయం (వారణాసి) 3.41, అలిగ్రా ముస్లిం వర్సిటీ 3.35,ది ఇంగ్లీష్ అండ్ ఫోర్జిన్ వర్సిటీ (తెలంగాణ) 3.26 స్కోర్‌తో రెండో స్థానంలో నిలిచాయి

షరా మామూలు..

(మొదటిపేజీ తరువాయి)

చెప్పిన స్పీకర్... సభను రేపటికి వాయిదా వేశారు. ఇక రాజ్యసభలోనూ అదే తంతు కొనసాగింది. వివిధ అంశాలపై సభ్యులు ఆందోళన చేయగా వారిని ఛైర్మన్ వెంకయ్యనాయుడు వారించారు. అన్ని అంశాలపై చర్చిద్దామని.. సభ్యులు శాంతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదు. దీంతో సభను రేపటికి వాయిదా వేశారు.

హోదా.. అవిశ్వాసం.. వైఎస్ఆర్‌సీపీ ఎంపీల పోరాటం!

గత మూడురోజులుగా లోక్‌సభ సమావేశాలు జరుగుతున్న తీరుపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టేలా స్పీకర్ సుమిత్రా మహాజన్ చొరవ చూపాలని వారు కోరారు. సభలో ఆందోళనలను నియంత్రించి.. అవిశ్వాసంపై చర్చ జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక హోదా ఏపీ ప్రజల హక్కు అంటూ బుధవారం కూడా వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు పార్లమెంటు ప్రధాన ద్వారం వద్ద ధర్నా నిర్వహించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా సాధన భాగంగా కేంద్ర ప్రభుత్వంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. అటు టీడీపీ కూడా అవిశ్వాస తీర్మానం కోసం నోటీసులు ఇచ్చింది. అయితే, సభలో కొన్ని విపక్ష పార్టీల ఆందోళనల వల్ల గందరగోళం నెలకొనడంతో అవిశ్వాస తీర్మానంపై చర్చను స్పీకర్ గత మూడురోజులుగా వాయిదా వేస్తూ వచ్చారు. బుధవారం ఉదయం సభ ప్రారంభమైన తర్వాత అదే పరిస్థితి నెలకొనడంతో మరోసారి వాయిదా వేశారు.

పార్లమెంటు ఆవరణలో తెదేపా ఎంపీల ఆందోళన

ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలని కోరుతూ తెలుగుదేశం ఎంపీలు పార్లమెంటు సాక్షిగా ఆందోళన కొనసాగిస్తున్నారు. పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ఎంపీలు ప్లకార్డులు చేతబట్టి ఆందోళన చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అమలు చేయాలని, విభజన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఇచ్చిన నిదులు రాష్ట్రానికి సరిపోవడం లేదని.. పోలవరం ప్రాజెక్టుకు కూడా నిధులు అరకొరగా ఇస్తున్నారని ఎంపీ గల్లా జయదేవ్ అన్నారు. రూ.1500కోట్లు ఇచ్చి రాజధాని కట్టాలంటే ఎలా అని ప్రశ్నించారు.

ఎస్.ఎల్. నెం. 126/2017/సీ.స
తేది : 27-02-2018

జిల్లా కలెక్టర్‌వారి కార్యాలయము
విశాఖపట్నం

పత్రికా ప్రకటన

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీ చిర్ల వీర్రాఘవరెడ్డి తండ్రి చిన వెంకటరెడ్డి ఈ క్రింద తెలిపిన స్థలమునకు నిరభ్యంతర దృవీకరణ పత్రము" (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

గ్రామము పేరు	సర్వే నంబరు	విస్తీర్ణము
దొండపర్తి	49/1A	0.0334 (చ. మీటర్లు) ఆర్.సి.సి. డాబా ఇల్లు, డోర్.నెం.44-34-35& డోర్.నెం.44-34-35/1

పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర దృవీకరణ పత్రము" (NOC) మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయం, విశాఖపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

సం/- జి.సృజన, జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపిటెంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్ విభాగము, విశాఖపట్నం

TODAY CLASSIFIEDS


FLAT FOR SALE
2 BHK Flat 850 Sft for Sale అగనంపూడి Steel Plant Road, Rs. 17,00,000/- No Mediators
92471 72201
11456 21/3-28/3

రిసెప్షనిస్ట్ (M)బాయ్స్ కావలెను
శ్యామ్ డార్మెటరీ
2వ అంతస్తు, టైటాన్ షోరూం బిల్డింగ్ ద్వారకానగర్, వైజాగ్.
92466 15866
11391 21/3-28/3

కావలెను
పార్లర్‌లో పనిచేయుటకు అనుభవం ఉన్న క్యాషియర్ (6:00am to 3:00 pm 3:00 pm to 11:00 pm), వెజ్ & నాన్ -వెజ్ కుక్ చపాతి & పరోట మాస్టర్ దోశ మాస్టర్, గ్రైండర్, స్టాల్ బాయ్స్ (పార్శిల్స్)
81432 59226
79951 51290
91332 48466
11601 21/3-28/3

OFFICE TO-LET
అనకాపల్లి నెహ్రూచైక్ (4xRoads) దగ్గరలో మల్టీ కాంప్లెక్స్‌లో 2A/C ఆఫీస్ ఛాంబర్స్ + రిసెప్షనిస్ట్ హాల్ ఫర్నీచర్ + కంప్యూటర్‌తో సహా ఆఫీసు కొరకు అద్దెకు కావలసినవారు సంప్రదించండి.
90306 09099
11455 21/3-28/3

మూలికా వైద్యం
అంగస్థంబన లేకపోవడం, సెక్సులో ఎక్కువసేపు చేయలేకపోవడం, అంగం లావుగా, దృఢంగా, బలంగా ఉండుటకు వనమూలికా ఔషధం. వయస్సు పైబడిన వారు కూడా వాడవచ్చును.
డా॥ సి.హెచ్. రామకృష్ణ
విజయవాడ
84650 56299
11602 21/3-28/3



11386 13/3-14/4

22 నుంచి సినర్జీన్‌లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ దువ్వాడ వీఎస్ఈజెడ్‌లో గల సీనర్జీస్ క్యాంస్టింగ్స్ లిమిటెడ్ సంస్థలో ఉద్యోగాలకు ఈ నెల 22నుంచి 24వ తేదీ వరకు ఎంపికలు సంస్థ మేనేజర్ (హెచ్ఆర్) భగవతిరావు ఒక ప్రకటనలో తెలిపారు. డిప్లమాలో మెకానికల్, మెటలర్జీ, కెమికల్‌లో ఉత్తీర్ణతతో పాటు ఐటీఐలో టర్నర్, మెషినిస్ట్, సీఎన్‌సీ, ఫౌండ్రీల్లో ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు.అర్హతగల అభ్యర్థులు ఉత్తీర్ణతా పత్రాలు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు, బయోడేటాలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న మళ్ళ విజయప్రసాద్

దళితుల అభ్యున్నతే వైసీపీ లక్ష్యం

- అంబేద్కర్, వైఎస్ఆర్ విగ్రహాలకు నివాళలు
- రాష్ట్ర ఎస్సీ అధ్యయన కమిటీలో వక్తలు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: దళితుల అభ్యున్నతకు వైసీపీ కృషి చేస్తుందని ఆ పార్టీ నగర అధ్యక్షుడు మళ్ళ విజయప్రసాద్ అన్నారు. విశాఖ నగర వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో రాష్ట్ర ఎస్.సి అధ్యయన కమిటి సమావేశం రాష్ట్ర వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసన సభ్యులు గొల్ల బాబు రావు అధ్యక్షతన జరగింది. ముందుగా వైఎస్ఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మళ్ళ విజయప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ రాజన్న రాజ్యం జగన్ అన్నతోనే సాధ్యమని, వైఎస్ఆర్ ఆశయాలు అమలు చేసి పేదలను ఆదుకోగల సత్తా నాయకుడు జగన్మోహన్‌రెడ్డి మాత్రమే నని కొనియాడారు. ఆయనను వచ్చే ఎన్నికల్లో గెలుపించుకునేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని కోరారు. దళితులుకు పించున్లు అందించేందుకు, నవరాత్నలును పటిష్టంగా అమలుపరిచాలంటే జగన్‌ను ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఎస్.సి అధ్యయన కమిటి అధ్యక్షులు డా మెరుగు నాగార్జున హాజరయ్యారు. వీరు తో పాటు అధ్యయన కమిటి సభ్యు లు కంబాల జోగులు, శాసన సభ్యులు, జె ప్రసన్నకుమార్, సోమి కమల్, కటికల కల్పన, గర్భాపు ఉదయ భాను. హాజర య్యారు. ఈ కార్యక్రమం నగర ఎస్.సి విభాగం అధ్యక్షులు శివరా మకృష్ణ ఆధ్వర్యంలో జరగింది. విశాఖపట్నం పార్లమెం ట్ జిల్లా పార్టీ అధ్యక్షులు తైనాల విజయకుమార్ , విశాఖ నగర పార్టీ అధ్యక్షులు మళ్ళ విజయ్ ప్రసాద్, అనకాపల్లి పార్లమెంట్ జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్, అధ్యయన కమిటి అవష్యకత గురుంచి, విధి విధానాలు గురుంచి మాట్లాడారు. సమన్వయకర్త వంశీ కృష్ణ , తిప్పల నాగిరెడ్డి, కోలా గురువులు ,ఉషాకిరణ్ గారు , ఎస్.చంద్ర మౌళి ,రాష్ట్ర పార్టీ అదనపు కార్య దర్శి రవి రెడ్డి, కోస్తా ఆంధ్ర మైనారిటీ విభాగం అధ్యక్షులు ఫరుకి , పార్టీ సీనియరు నాయు కులు జాన్ వెస్లీ, రాష్ట్ర ఎస్.సి విభాగం ప్రధాన కార్యదర్శి మాటూరి చిన్నారావు రెయ్యి వెంకట రమణ , రాష్ట్ర ఎస్.సి విభాగం కార్యదర్శి మాటూరి పరదేశి, గుంట సుందర్ రావు, రాష్ట్ర ఎస్.సి విభాగం సంయుక్త కార్యదర్శి అల్లంపల్లి రాజ బాబు, పూడి సింహాచలం, వార్డు ఎస్.సి విభాగం అధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా, రైల్వేజోన్ ఖచ్చితంగా సాధిస్తాం

- ఐక్యపోరాటంలో ఒంటరిగా నిలిచిన బీజేపీ, టీడీపీలు
- ప్రజలను చైతన్యపరిచేందుకే పాదయాత్ర
- సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ప్రజలను చైతన్యపరస్తూ ఉద్యమం తీవతరం చేసి కేంద్రం మెడలు వంచైనా ప్రత్యేక హోదా, రైల్వేజోన్ సాధించుకునితీరుతామని మాజీ ఎంపీ, సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు స్పష్టం చేశారు. సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుండి 29వ తేదీ వరుకు చేపట్టిన మహాపాదయాత్ర కార్యక్రమాన్ని మద్దిలపాలెం జంక్షన్‌లో ఆయన ప్రారంభించారు. ముందుగా అఖిలపక్ష పార్టీలనేతలతో బహి రంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విభజన చట్టంలో అంశాలు, రాష్ట్రప్రయోజనాలు రాబొట్టు కునేందుకు ప్రజలను చైతన్యవంతులు చేసేందుకు నగరంలో అన్ని వార్డులు పాదయాత్ర నిర్వహించడం జరగుతుందన్నారు. అన్ని పార్టీలు ఎకతాటిపైకి వచ్చి పోరాటం ఉదృతం అయిం దన్నారు. గతంలో విశాఖ ఉక్కు ఆంధ్రులు హక్కు పోరాటం ఏవిధంగా జరిగి సాధించుకున్నామో ఆవిధంగా ఈ ఉద్యమం కూడా తీవ్రతరం కాబొతుందని చెప్పారు. బీజేపీ, టీడీపీల వైఫల్యంతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటిదాక కొన్ని రాజకీయపక్షాలు, సంఘాలు మాత్ర మే పోరాడిన అంశాలుపై ఇప్పుడు అందరినోట ప్రత్యేక హోదా పోరు ఉదృతం అయిందని అన్నారు. కేంద్రంలో బీజేపీ ఇంతకు ఎప్పుడు లేనివిధంగా ఒంటరి అయ్యిందన్నారు. విభజన హామీ లు, ప్రత్యేక హోదా, రైల్వేజోన్ ఖచ్చితంగా సాధించితీరుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం కూడా ప్రత్యేక హోదా కోసం పోరాటంకు వస్తుందని, గత నాలుగేళ్ళుగా ఎందుకు ప్రత్యేక ప్యాకేజీ భజన చేశారని ప్రశ్నంచారు. ప్రజలకు క్షమాపణ చెప్పి ఈ ఉద్యమానికి కలిసిరావాలని పిలుపునిచ్చారు. వివిధ రూపాల్లో జాతా, బస్సు యాత్రలు చేసి ప్రజలను సమీకరించి ఉద్యయం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు హాజరౌవుతున్నారని పేర్కొన్నారు. గత నాలుగేళ్ళుగా బీజేపీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని, విశాఖపట్నంకు రైల్వేజోన్ కల్పిస్తామని, విభజన హామీలు అమలు చేస్తామని చెప్పి చివరకు ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా ఆంధ్రా ప్రజలను మోసగించిందని వక్తలు మండిపడ్డారు. గత మూడు రోజుల నుండి పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానికి మోజార్టీ సభ్యులు ఆమోదం వున్నప్పటికి బీజేపీ చర్చకు రాకుండా కుట్ర పన్నుతొందని ఆరోపించారు. బీజేపీ చేసిన మోసాలకు వ్యతిరేకంగా నగరంలో 72 వ వార్డుల్లో ప్రజలను చైతన్య పరిచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండగట్టేందుకు పాదయాత్రకు తమ పూర్తి మద్దతు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రయోజనాలపై కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఐక్యంగా ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గదర్శి సభ్యుడు సిహెచ్. నర్శింగరావు, ఉత్తరాంధ్ర చర్చావేదిక నాయకులు కొణతాల రామకృష్ణ, కాంగ్రెస్ పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాస్, వైసీసీ పార్లమెంట్ సమన్వయకర్త తైనాల విజయకుమార్, జనసేన నాయకులు శ్రీనివాస్ ప్రభుదాస్, లోక్‌సత్తా హరిగణేష్, ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకురాలు సీతాల్, సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యుడు వామనమూర్తి, సీపీఎం మాజీ ఫ్లోర్‌లీడర్ బొట్టా ఈశ్వరమ్మ, అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాదయాత్ర సభలో పాల్గొన్నారు.



పాదయాత్ర ప్రారంభోత్సవానికి ముందు డప్పు వాయిస్తున్న నేతలు

కరకచెట్టు పోలమాంబను దర్శించుకున్న వంశీకృష్ణ



అమ్మవారిని దర్శించుకుంటున్న వంశీకృష్ణ ఆయన సతీమణి పద్మజ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ విశాఖ తూర్పు నియోజక వర్గం కన్వీనర్ వంశీ కృష్ణ శ్రీనివాస్ ఆయన సతీమణి పద్మజతో కరకచెట్టు పోలమాంబ అమ్మవా రిని దర్శించుకున్నారు. రానున్న అమ్మవారి మహెూత్సవాలలో భాగంగా అమ్మవారికి పసుపు, కుంకుమ,చీర,గాజులు సమర్పించుకున్నారు.అమ్మవారి కరుణకటాక్షాలు అందరిపైనా వుండాలని ఆయన అన్నారు. అమ్మవారి దయవుంటే అన్నీ వున్నట్టేనని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాసరెడ్డి, వార్డు అధ్యక్షులు నీలరెడ్డి రామారావురెడ్డి, దాసరాజు, లక్షణరెడ్డి, బుజ్జి, పోలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాలపై పోరాటం ఆగదు

ఆడారి కిషోర్ కుమార్



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: విభజన హామీల పై తాను చేస్తున్న పోరాటం కొనసాగుతుందని బీజేవైఎం జాతీయ కార్యవర్గ సభ్యులు ఆడారి కిషోర్ కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం విజేఎఫ్ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను చేస్తున్న పోరాటాన్ని తప్పు పడుతూ పార్టీ నుంచి తనను సస్పెండ్ చేయడం తగదని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చెప్పాను తప్ప పార్టీ సిద్ధాంతాలకు ఎక్కడ తాను వ్యతిరేకంగా మాట్లాడలేదని అన్నారు. బీజేవైఎం జాతీయ అధ్యక్షులు పూనమ్ మహాజన్ కు మాత్రమే తనను సస్పెండ్ చేసే అధికారం ఉందని పేర్కొన్నారు. విశాఖ నగర అధ్యక్షుడు ఎం.నాగేంద్రకు తనను సస్పెండ్ చేసే అధికారం లేదని, తాను ఒక జాతీయ కార్యవర్గసభ్యుడునని గుర్తుచేశారు. ప్రత్యేక హెూదా, రైల్వే జోన్, విభజన హామీల అమలు పై ప్రజలు ఉద్యమం చేస్తున్నారని, ఈ హామీలు అమలు అయితే బీజేపీ రాష్ట్రంలో మరింత బలపడుతుందని చెప్పడం తప్పు కాదని అన్నారు. దీనికోసం తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు. విభజన హామీల పై మాత్రం తన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. త్వరలో తాను ప్రజా క్షేత్రంలోకి వెళు న్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్.అప్పల రాజు, శాంతి భూషణ్ పాల్గొన్నారు.

ఆర్‌టీసీ అభివృద్ధికి కృషి చేస్తాం

- కార్మికులు డిమాండ్‌ల పరిష్కరించడంపై హర్షం
- ప్రభుత్వం ఆర్టీసీకి సహకారం అందించాలి
- ఎన్ఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు చలమయ్య



కార్యక్రమానికి హాజరైన చలమయ్య, పలువురు నేతలు

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ఆర్‌టీసీ కార్మికులు తరపున పోరాటం చేసి సర్కారు, యాజమాన్యాలు నుంచి అనేక డిమాండ్లను సాధించుకోవడం జరిగిందని ఎపీఎస్ ఆర్‌టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చట్టా చంద్రయ్య తెలిపారు. మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో బుధవారం విజయనగరం జోనల్ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా చంద్రయ్య హాజరై మాట్లాడారు. కార్మికుల్లో వున్న ఆభద్రత భావన తొలిగిస్తూ వారికి ఉద్యోగ భద్రత కల్పించే దిశగా యాజమాన్యం, ప్రభుత్వం తో మాట్లాడి 61 సంవత్సరాల్లో రాని మార్పును సాధించు కోవడం జరిగిందన్నారు.సహకరించిన యాజమాన్యం, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఏపీఎస్‌ఆర్‌టీసీ ప్రభుత్వ రంగ సంస్థను కాపాడుకోవల్సిన భాధ్యత యాజమాన్యం, ప్రజలతో పాటు ప్రభుత్వంపై వుందని అన్నారు. 65 లక్షల మంది ప్రయాణికులును సురక్షితం గా చేరవేస్తున్న ఆర్‌టీసీని కాపాడుకోవాలన్నారు. బడ్జెట్‌లో 200 కోట్లు గ్రామీణా బస్సులకు కేటాయిం చడం హర్షణీయమన్నారు. గ్రామీణాలో 5600 బస్సులు నడుపుతూ సంవత్సరానికి 700 కోట్లు నష్టంలో నడుస్తున్నవాటికి ఖచ్చితంగా ప్రభుత్వం సహకారం కావాలన్నారు. నాలుగు విడతులుగా కార్మికులు రావాల్సిన బకాయిలు ఇప్పించడం జరిగిందన్నారు. వేతన సవరణ కూడా త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వై. శ్రీనివాసరావు, రాష్ట్ర చైర్మన్ ఆర్‌విఎస్‌ఎస్‌డి ప్రసాద్, నాయకులు పివి. రమణారెడ్డి, డివిఎస్‌పి. రావు, పి.వి.శివారెడ్డి, ఎ. సూర్యచంద్రరావు, శ్రీనివాసరాజు, విజయనగరం జోన్ 29 జోన్‌లు నుండి కార్మికులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని మట్టిపాలు చేసిన మోదీ

రాష్ట్రప్రయోజనాలుకు ప్రజలు ఏకం కావాలి

పోరాట సమితి జీవి నారాయణరావు

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ రాజధాని శంకుస్థాపనకు మట్టి, నీరు కుండలతో ఇచ్చిన ప్రధాని నరేంద్రమోడీ నిజంగానే రాష్ట్రాన్ని మట్టిపాలు చేశాడని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జివి. నారాయణ తెలిపారు. ద్వారకానగర్ బస్‌స్టేషన్‌లో బుధవారం మట్టి, నీరుతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి నీరుతో మోసం చేసిన బీజేపీ వైఖరిని ఎండగట్టేందుకు లక్ష కుండల మట్టి, నీరును రాష్ట్రమంతటా పంపిణీ చేస్తామని వెల్లడించారు. ప్రత్యేక హోదా సాధనకు అన్ని రాజకీయపక్షాలు పరస్పరం విమర్శించుకోకుండా సంఘటితంగా పోరాడి రాష్ట్రానికి ప్రజలకు అండగా నిలవా లని కోరారు. పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానాలకు ప్ర ధాని హామీలకు అ దేశంలో ఆచరణ కాకపోతే ఈదేశ ప్రతిష్ట దిగజారు తుందన్నా రు. కోట్లాది ప్రజలకు రా జ్యాంగ శాసనలపై అగౌ రవం పెరుగుతందని చెప్పా రు. బీజేపీ చేస్తున్న వ్యతిరేక చర్యలుపాల్పడుతూ ప్రజల చెవిలో పువ్వులు పెట్టి వెన్నుపోటు పొడిచారని, వారి గుర్తు కమలం పువ్వు, సిద్ధాంతాలు ఈ మోసంద్వారా బహిర్గతమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పల్లా యుగంధర్, ఏయూ విద్యార్థి నాయకులు సుమంత్, కళింగ వైశ్య నగర నాయకులు శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మట్టి, నీళ్లతో నిరసన తెలపుతున్న నారాయణరావు, తదితరులు

ఆర్థిక వ్యవస్థపై అవగాహన



మాట్లాడుతున్న సుదర్శనరావు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ప్రస్తుత భారతదేశంలో నడుస్తున్న ఆర్థికవ్యవస్థ వాటి పరిణామాలపై ఏయూ మాజీ ఎకానామిక్స్ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ ఆర్. సుదర్శన్‌రావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విశాఖపౌర గ్రంథాల యంలో బుధవారం పబ్లిక్ లైబ్రరరీ, సెంట్రల్ పాలసీ స్టడీస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుదర్శన్ ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. ఆర్థికసంఘం పై విద్యార్థులుకు వివిధ అంశాలుపై ప్రసగించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పబ్లిక్ లైబ్రరరీ కార్యదర్శి డిఎస్. వర్మ, అధ్యక్షుడు ఎస్. విజయకుమార్, సెంట్రల్ పాలసీ స్టడీస్ మేనేజింగ్ డైరక్టర్ ఎ. ప్రసన్న కుమార్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు అడ్డుగోలు శంకుస్థాపన

టీడీపీ నేతల బరితెగింపు

వంతపాడుతున్న అధికారులు



గాజువాక, న్యూస్‌లీడర్: ప్రభుత్వ పదవే కాదు కనీసం పార్టీ పదవి లేని వ్యక్తితో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయించి అందరినీ ఆశ్చర్య పర్చారు గాజువాక జోన్ ఇంజినీరింగ్ అధికారులు. కోటికి పైబ డిన ప్రభుత్వ నిధులు ఖర్చుతో చేపట్టే రహదారులు, మురుగు కాలువలకు ఈనెల 19న శంకుస్థాపనలు చేయించి వివాదానికి తెరలేపా రు. అంతటితో ఆగకుండా శంకుస్థాపన కార్యక్ర మాన్ని దగ్గరుండి పర్యవేక్షించడం ప్రజాస్వా మ్య వాదులకు ఆగ్రహం తెప్పించింది. చేసిన తప్పును సయితం నిస్సిగ్గుగా పత్రికలకు పంపడం ఒకింత ఆశ్చర్యాన్ని కల్గించింది. జివిఎంసి 56వ వార్డు పరిధిలోని బిసి కాలనీ, పినమడక, పెదమడక, డొంకాద, అం డమాన్ కొండయ్యవలస, షిర్డిసాయినగర్‌లలో సోమ వారం కోటి 5లక్షల రూపాయలు ఖర్చుతో సిసి రహదా రులు, డ్రైన్‌ల నిర్మాణానికి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శంకుస్థాపన చేయనున్నట్టు ప్రకటించారు. శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే అనివార్య కారణాల వలన హాజరుకాలేదు. అయితే వాయిదా వేయాల్సిన కార్యక్ర మాన్ని టిడిపి నాయకులతో మమ అన్పించారు. దీనికి ఇంజినీరింగ్ అధికారులు వంత పాడటంతో శంకుస్థాపన కార్యక్రమాలు చకచకా జరిగిపోయాయి. ఇది కాస్త ఇప్పుడు వివాదంగా మారింది. నిజానికి కోటికి పైబడిన ప్రభుత్వ నిధులతో నిర్మించే రహదారులకు కనీసం టిడిపి పదవికూడా లేని బలిరెడ్డి నాగేశ్వరరావుతో శంకు స్థాప నలు చేయించడమేంటని ప్రజా సంఘాలు ప్రశ్నిస్తు న్నాయి. దినిపై వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఇప్పటికే ప్రెస్‌మీట్ పెట్టి మరీ విమర్శలు గుప్పించారు. అడ్డగోలు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ఇంజినీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇవన్నింటిని పక్కబెట్టి జివిఎంసి జోన్-5 ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ఇంజినీరు మీనాకు మారి సొంతనిర్ణయంతో శంకుస్థాపనలు చేయించినట్టు చెబుతున్నారు. ఈ వ్యవహారాన్ని అడ్డుకోవల్సిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు సయితం వంత పాడటంతో శంకుస్థాపనలు పర్యం సాగి ఇప్పుడు వివాదానికి వేదిక అయిందంటున్నారు. అధికారులే ఏక పక్షంగా నిర్ణయం తీసుకొంటే వారిపై జిల్లా కలెక్టర్, జివిఎంసి ప్రత్యేకాధికారి హెూదాలో తగుచర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి. లేని పక్షంలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వ నిధులతో చేపట్టే శంకుస్థాపనులు ప్రైవేటు వ్యక్తుల ప్రచార కార్యక్రమంలో మిగిలిపోయే ప్రమాదముందని ప్రజా స్వామ్యవాదులు హెచ్చరిస్తున్నారు.

పంచాంగం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరరుతువు ఫాల్గుణ మాసం శుక్లపక్షం

శు.పంచమి మ. 1:51 వరకు
కృత్తిక సా. 5:54 వరకు
వర్జ్యం 6:23 నుండి 7:55 వరకు
దు.ము. ప. 9-57 నుండి 11-00 వరకు
పు.దు.ము.మ 2-49 నుండి 3-42 వరకు
రా.కా.మ.1-30 నుండి 3-06 వరకు

చిచ్చురేపిన గూఢచర్యం

దేశాల మధ్య ఉండే సంబంధాలు చిత్రమైనవి. పరస్పరం కత్తులు నూరుకునే దేశాలు మాత్రమే కాదు... స్నేహంగా ఉంటున్న దేశాలు సైతం అవతలి పక్షం తీరుతెన్నుల గురించి ఆరా తీసేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాయి. అయిదేళ్ల క్రితం సీఐఏ మాజీ ఉద్యోగి ఎడ్వర్డ్ స్నోడెన్ అమెరికా దశాబ్దాలుగా శత్రు దేశాలపైన మాత్రమే కాదు... సన్నిహిత దేశాలపై కూడా ఎలా నిఘా పెట్టిందో బట్టబయలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఇప్పుడు బ్రిటన్-రష్యాల మధ్య కొనసాగుతున్న పంచాయతీ అలాంటి గూఢచార కార్యకలాపాల పర్యవసానమే. రష్యా సైనిక ఇంటెలిజెన్స్ కల్నల్‌గా పనిచేసిన సెర్గీ స్క్రిపాల్, ఆయన కుమార్తె యులియా స్క్రిపాల్ బ్రిటన్‌లోని శాలిస్‌బరీ పట్టణంలో ఒక షాపింగ్ మాల్ వద్ద ఈ నెల 4న అపస్మారకస్థితిలో పడి ఆసుపత్రిపాలైన ఉదంతం బ్రిటన్, రష్యాలమధ్య చిచ్చు రేపింది. వీరిద్దరిపైనా విష రసాయన ప్రయోగం జరిగిందన్నది ఆరోపణ. పర్యవ సానంగా రష్యా రాయబార కార్యాలయంలో పనిచేస్తున్న 23 మంది దౌత్యాధికా రులు తక్షణం దేశం విడిచి వెళ్లాలంటూ బ్రిటన్ హుకుం జారీ చేసింది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో ఇలా పరస్పరం దౌత్యాధికారులను బహిష్కరించుకున్న చరిత్ర ఉంది. ఆ సంప్రదాయం మళ్లీ మొదలుకావడం ఆందోళన కలిగిస్తుండగా ఈ గొడ వలో తాజాగా ఫ్రాన్స్, జర్మనీ, అమెరికా కూడా తలదూర్చాయి. ఈ ఉదంతంలో రష్యా తక్షణం సంజాయిషీ ఇవ్వాలంటూ డిమాండ్ చేశాయి. ఈ ఉదంతంతో తమకేమాత్రం సంబంధం లేదని రష్యా అంటున్నది. సెర్గీ స్క్రిపాల్ రష్యా పౌరుడు, ఆ దేశ సైనిక ఇంటెలిజెన్స్‌లో ఉన్నతాధికారిగా పనిచేసినవాడు. వేరే దేశాలపై నిఘా ఉంచి సమాచారం రాబట్టాల్సిన స్క్రిపాల్ యూరప్‌లో తమ దేశం తరఫున పనిచేస్తున్న గూఢచారులు, వారి చిరునామాలు, వారి మారుపేర్లు వగైరాలను పదేళ్లపాటు బ్రిటన్ మిలిటరీ ఇంటెలిజెన్స్ సంస్థ ఎంఐ6కు అందజేశాడు. 2003లో పట్టుబడ్డాడు. ఈ కేసు పర్యవసానంగా అతని ఉద్యోగం పోవడంతోపాటు దేశద్రోహ నేరంకింద జైలు శిక్ష కూడా పడింది. 2010లో బ్రిటన్, రష్యాల మధ్య గూఢచారుల మార్పిడి ఒప్పందం కింద స్క్రిపాల్ విడుదలై బ్రిటన్ వెళ్లి పోయాడు. సాధారణంగా అయితే అక్కడితో ఆ వ్యవహారం ముగిసి పోవాల్సింది. కానీ రష్యాకు అలాంటి చరిత్ర లేదు. అది గతంలో సైతం ఇలా డబుల్ ఏజెంట్లుగా పని చేసిన 'ద్రోహుల్ని' వదల్లేదు. రష్యా గూఢచార సంస్థ కేజీబీలో పనిచేస్తూ అనంతర కాలంలో పుతిన్ ప్రభుత్వానికి వ్యతిరేకిగా మారి బ్రిట న్‌కు వెళ్లిపోయిన అలెగ్జాండర్ లిత్వినెంకోను ఇదే తరహాలో 2006లో మట్టుబె ట్టారు. రష్యా వ్యాపారవేత్త బోరిస్ బెరిజోవ్‌స్కీని చంపడానికి పుతిన్ ప్రభుత్వం ఆదేశించిందని ఆరోపించి లిత్వినెంకో పుతిన్ ఆగ్రహానికి గురయ్యాడు. లిత్వినెం కోపై గుర్తు తెలియని వ్యక్తులు పొలో నియం 210 అనే అణుధార్మిక పదార్థాన్ని ప్రయోగించారని బ్రిటన్ పోలీసులు నిర్ధారించారు. తమ భూభాగంలో లిత్వినెం కోపై విషప్రయోగం జరిపిన రష్యా పౌరుణ్ణి బ్రిటన్ గుర్తించి అప్పగించమని కోరినా పుతిన్ ప్రభుత్వం అంగీకరించలేదు. వివిధ దేశాల ప్రధానులు, అధ్యక్షులు విదేశాల్లో పర్యటించడం, ఒప్పందాలు కుదుర్చుకోవడం, స్నేహసంబంధాలు నెరపడం సర్వసాధారణం. దీనికి సమాంత రంగా ఆ దేశాల్లోనే గూఢచారులను నియమించుకుని వారిద్వారా సొంతంగా సమాచారం రాబట్టుకోవడం ఇంచుమించు ప్రతి దేశమూ చేసే పని. మిగిలిన దేశాల మాటెలా ఉన్నా అమెరికా ఈ విషయంలో ఆరితేరింది. అది ధూర్త దేశాలుగా పరిగణిస్తున్న ఇరాన్, ఉత్తరకొరియా, సిరియా వంటి దేశాలపై మాత్రమే కాదు... తనకు సన్నిహితంగా మెలగుతున్న బ్రిటన్, జపాన్, దక్షిణ కొరియాలపై కూడా గూఢచర్యం సాగించింది. ఎడ్వర్డ్ స్నోడెన్ వీటిని సాక్ష్యాధారాలతో సహా వెల్లడించి అందరినీ నివ్వెరపరిచాడు. అమెరికా నిఘాకు బలైన దేశాల్లో మన దేశం కూడా ఉంది. శత్రు దేశాల ఎత్తుగడలేమిటో, ఆ దేశాల్లో అంతర్గత పరిస్థితులెలా ఉన్నాయో తెలుసుకోవడంలో వింతేమీ లేదు. శత్రుదేశం కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండ టం సాధారణం. కానీ మిత్ర దేశాలుగా ఉంటూ పరస్పరం సహకరించుకునే దేశాలు సైతం అవతలి దేశం ఏం చేస్తున్నదో తెలుసుకునే ప్రయత్నం చేస్తాయి. ప్రతి దేశమూ తమ సమస్త సమాచారాన్నీ బట్టబయలు చేసుకోదు. ఎంత మిత్రదేశమైనా చెప్పవలసినదేమిటో, చెప్పకూడనిదేమిటో పరిమితులు విధించుకుంటుంది. తమ సమాచారం బయటికిపొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, అవతలి దేశం గుట్టు లాగడానికి ప్రయత్ని స్తుంటుంది. ఇలా ఎవరికి వారు సాగించే నిఘా కార్యకలా పాలు ఎప్పుడో ఒకప్పుడు బయటపడుతుంటాయి. 1971లో భారత్- పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం జరగడానికి ముందు నాటి ప్రధాని ఇందిరాగాంధీ వ్యూహమేమిటో తమకు కేబినెట్ మంత్రి ద్వారా తెలిసేదని అప్పటి సీఐఏ డైరెక్టర్ రిచర్డ్ హెల్మ్స్ ప్రకటించాడు. 2009లో లండన్‌లో జరిగిన జీ-20 దేశాల సమావేశాలపై అమెరికా నిఘా పెట్టి వివిధ దేశాల ప్రతినిధి బృందాలు తమలో తాము మాట్లాడుకున్న సంభాషణల్ని రికార్డు చేసిందని స్నోడెన్ అయిదేళ్లక్రితం బయటపెట్టాడు.అయినా అమెరికా తన పోకడ మానుకోలేదు. ఇప్పుడు స్క్రిపాల్, అతని కుమార్తె పరిస్థితి విషమంగా ఉంది. వీరిపై ప్రయో గించిన పదార్థం 'నోవిచోక్' అయి ఉండొచ్చునంటున్నారు. ఇది నాడుల పనితీరును నియంత్రించే వ్యవస్థను దెబ్బతీస్తుందని, మనుషుల్ని క్షణాల్లో అశక్తులుగా మారు స్తుందని, ఒకసారి దీని బారిన పడితే కోలుకోవడం అంటూ ఉండదని చెబుతున్నారు. ఆ సంగతలా ఉంచి ఈ ఉదంతం రష్యాకూ, యూరప్ దేశాలకూ మధ్య ఎలాంటి చిచ్చు రేపుతుందో, ఇది ఎటు పోతుందో రాగలరోజుల్లో తెలు స్తుంది. పరస్పర గూఢచర్యం చివరికెలాంటి పరిణామాలకు దారితీస్తుందో తెలి యాలంటే స్క్రిపాల్ ఉదంతమే ఉదాహరణ.

లంకలో జాతి విద్వేషాలు

శ్రీలంకలో ఇటీవల ముస్లింలపై పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. వారి ఆస్తుల విధ్వంసం, ప్రార్థనాల యాలపై దాడి జరిగింది. దీంతో ఈ నెల ఆరవ తేదీన దేశాధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ విధించారు. దాడులు సాగుతున్న ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించి, సైన్యాన్ని రంగంలోకి దింపవలసి వచ్చింది. అయినప్పటికీ, దాడులు విస్తరించాయి. రోడ్డుపై జరిగిన గొడవ ఈ దాడులకు దారితీసింది. కాండీ జిల్లాలో ఫిబ్రవరి 22న సింహళ ట్రక్కు డ్రైవర్‌కు, ముస్లింల గుంపునకు మధ్య గొడవ జరిగింది. ఈ గొడ వలో ముస్లింలు ట్రక్కు డ్రైవర్‌ను తీవ్రంగా కొట్టడంతో అతడు దవాఖానలో పడాల్సి వచ్చింది. డ్రైవర్ కొద్దిరో జుల చికిత్స తర్వాత మరణించాడు. డ్రైవర్ మరణిం చిన మరుసటి రోజు సింహళీయులు కొందరు ముస్లిం లపై దాడులు ప్రారంభించారు. వారి ఇండ్లు, దుకాణా లు, వాహనాలను దగ్ధం చేశారు.మయన్మార్‌లో రోహిం గ్యా ముస్లింలపై దాడులను రెచ్చగొట్టిన ఆశిన్ విరాతు అనే బౌద్ధ సన్యాసి శ్రీలంకలోని బోడు బాలసేనకు మద్దతు ప్రకటించారు. శ్రీలంకలో జిహాదీ గ్రూపుల ప్రమాదం ఉందంటున్నారు. మొగ్గదశలోనే ఉన్న ఈ సింహళ అతివాద ధోరణులను తుంచివేయడానికి శ్రీలంక రాజకీయ నాయకులు సుముఖంగా లేరు. సింహళ అతివాదుల ఓట్లు రావనేదే వారి భయం.

శ్రీలంక బహుళ జాతుల, మతాల, భాషల దేశం. జనాభాలో 74 శాతం సింహళీయులు. వీరు బౌద్ధులు. తమిళులు అతిపెద్ద మైనార్టీ. వీరు హిందువులు. ముస్లింలు తొమ్మిది శాతం ఉంటారు. సింహళీయులు, తమిళులు జాతిపరమై న గుర్తింపు కలిగిఉన్నారు. కానీ ముస్లింలది మతపరమైన గుర్తింపు. సింహళీయులు తమకుతాము ఏ విధంగా భావిస్తారనేది, ఈ హింసా యుత దాడులకు మూలంగా చెప్పవచ్చు. శ్రీలంక జాతి గురించి మహావంశ అనే గ్రంథంలో ప్రముఖంగా ఉన్నది. ఆరవ శతాబ్దంలో మహానా మా అనే బౌద్ధ సన్యాసి ఈ మహావంశ గ్రంథాన్ని రాశారు. సింహబా హు కుమారుడైన విజయుడి వారసులే సింహళీయులని అందులో ఉన్నది. సింహానికి, రాకుమారికి సింహబా హు జన్మించాడని అందులో ఉన్నది. మహానామా ప్రకారం- విజయుడు ఆయన ఏడువందల మంది అనుచరులు రావడానికి ముందే గౌతమబుద్ధుడు శ్రీలంకను సందర్శించారు. గౌతమబుద్ధుడి వల్ల పవిత్ర మైన దీవిలోకి విజయుడు ప్రవేశించాడు. బుద్ధుడు నిర్యాణం పొందిన రోజే విజయుడు శ్రీలంక దీవిపై అడుగు పెట్టాడు. ధర్మబోధను పరిరక్షించి, ప్రచారం చేయడానికి బుద్ధుడు సింహద్వీపాన్ని ధర్మద్వీ పంగా ఎంచుకున్నాడని మహానామా బోధిస్తుంది. ఇది సింహళ బుద్ధుల ఆలోచనాసరళిని ప్రభావితం చేస్తు న్నది. మహానామా పురాణగాథనే కానీ, వాస్తవంకాదు. అయినప్పటికీ, దీని మూలంగా సింహళ బుద్ధులు ఈ దీవి తమదని, బుద్ధుడు తమ బోధనల పరిరక్షణ కు తమను ఎంచుకున్నారని భావిస్తారు.



శ్రీలంకలోని సింహళీయులు మెజార్టీ అయినప్పటికీ, తమను తాము మైనారిటీగా అనే మనోస్థితిని కలిగి ఉంటారని స్టాన్లీ తంబయ్య అనే మానవ పరిణామవేత్త శ్రీలంక: ఎథ్నిక్ ఫ్రాట్రిసైడ్ అండ్ ది డిస్మాంట్లింగ్ డెమొక్రసీ అనే పుస్తకంలో వివరించారు. సింహళీయులు జనాభాలో తక్కువగా ఉన్న తమిళులు, ముస్లింలను చూసి, తాము మైనార్టీలమని భావిస్తుంటారు. శ్రీలంకలోని తమిళులను తమిళనాడులోని తమిళుల లో భాగంగా చూస్తారు. ముస్లింలను మొత్తం ముస్లింలలో భాగంగా చూస్తారు. అల్పసంఖ్యాక మనస్తత్వం మూలంగా సింహళీయులు తమ నుతాము బాధితులుగా భావించు కుంటారు. తమ దీవిలోని సింహళ- బౌద్ధ సంస్కృతిని కాపాడుకునేందుకు హింసాయుతంగా మారాలని భావిస్తారు. సింహళేతర, బౌద్ధేతరుల నుంచి తమ సంస్కృతినికి కాపాడుకోవాలనుకుంటారు. విదేశీయుల వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామనుకుంటారు.

బ్రిటిష్ వలసకాలంలో మైనార్టీలపై దాడులు మొదలయ్యాయి. వలస పాలన వల్ల ముస్లింలు, క్రైస్తవులు లబ్ధి పొందుతున్నారనే అభిప్రాయం సింహళీయులకు ఏర్పడ్డది. 20వ శతాబ్దంలో ఆర్థిక వ్యవస్థలో ముస్లింల ప్రాబల్యం పట్ల సింహళ-బౌద్ధులలో తీవ్ర వ్యతిరేకత ప్రబలింది. బౌద్ధ పునరుజ్జీవవాదులు కొన్ని వాదనలను ముందుకుతె చ్చారు. ముస్లింలు విదేశీ దురాక్రమణదారులని, యూదుల మాదిరిగా సంపన్నులు కావడానికి షైలాక్ మాదిరి కుట్రలను అనుసరించారని అనగారిక ధర్మపాల పేర్కొన్నారు. భూమిపుత్రులైన సింహళీయుల ప్రయోజనాలను పణంగా పెట్టి ఈ విదేశీయులు సంపన్నుల య్యారని ధర్మపాల వివరించారు. సిం హళ బౌద్ధాయ, సింహాల జాతీయవంటి పత్రికలు రెచ్చగొట్టే వ్యాసాలను ప్రచురించాయి. దీనివల్ల 1915లో ముస్లింలపై దాడులు జరిగాయనే అభిప్రాయం ఉన్నది.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజకీయపార్టీలు తమకు తాము సిం హళ-బౌద్ధుల పరిరక్షకులమని చెప్పుకోవడానికి పోటీ పడ్డాయి. దీంతో రాజ్యం, వ్యవస్థలు సింహళీకరణ సాగింది. తమిళులు రాజకీయంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా ప్రాబల్యం కోల్పోయారు. ప్రభుత్వ అండతో తమిళుల ఆస్తులపై దాడులు సాగాయి. ఈ దేశం తమది కాదనే భావన తమిళుల్లో మొదలైంది. దీంతో తమిళులలో వేర్పాటు ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. అదే ఎల్‌టీటీఈ నాయకత్వంలోని సాయుధ పోరాటానికి దారి తీసింది. ఆరు దశాబ్దాలపాటు తమిళులను శత్రువులుగా చూపే సింహళ-బౌద్ధుల జాత్యహంకార పథకం అమలైంది. 2009 లో ఎల్‌టీటీఈ నిర్వీర్యమైపో యింది. తమిళుల పోరాటం ముగియడం తో సింహళ తీవ్రవాదులకు తమ జాత్యహంకార పథకం అమలుచేయడానికి కొత్త శత్రువు అవసరమొచ్చిందని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలో నిరుపమ సుబ్రమణ్యం ఒక వ్యాసంలో వివరిం చారు. 2012 నుంచి శ్రీలంకలో ముస్లింల వ్యతిరేక ప్రచారం మరింత పెరిగింది. శ్రీలంకలో ముస్లింలపై ఉండే అభిప్రాయాలకు తోడు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇస్లాం బూచి చేరింది. బోడు బాలసేన వంటి గ్రూపులు ముస్లింలపై విద్వేష ప్రచారాన్ని, దాడులను సాగిస్తున్నాయి.

బుద్ధుడు సందేశాలు



నిస్సారమైన సంసారం

దీక్ష తీసుకొన్న శిష్యుడు తనకు ఇచ్చిన దానిని తప్ప మరేదీ గ్రహించకూడదు. తీసుకొన్న వస్తువు ఎంత అల్పమైనదైనా సరే తనకు ఇవ్వని దాన్ని సంగ్రహించినవాడు శాక్యముని శిష్యుడిగా ఉండజాలడు.

చివరిగా, దీక్ష పొందిన శిష్యుడు తెలిసి తెలిసీ, దురుద్దేశ పూర్వకంగా, నిరపాయ కరమైన ఏ జీవి ప్రాణాన్ని హిరంచగూడదు. చివరికి అది చీమైనా, వానపాలమైనా సరే. తెలిసి తెలిసీ, క్రూరంగా నిరపాయకరమైన ఏ జీవి ప్రాణమైనా తీసినవాడు శాక్యముని శిష్యుడనిపించుకోడు. ఇవి మూడు ముఖ్యమైన నిషేధాలు." అప్పుడు బుద్ధుడు, "మరొక ముఖ్యమైన నిషేధం ఉంది" అని ఇలా భిక్షువులను ఆదేశించాడు. "దీక్ష పట్టిన శిష్యుడు మానవతీత శక్తులను గొప్పగా ప్రదర్శించగూడదు. ఏ శిష్యుడైనా దురాశతో, దురుద్దేశంతో మానవాతీత శక్తులు, దివ్యదృష్టి గాని మరో మహిమగాని, ప్రదర్శిస్తే అతడిక శాక్యముని శిష్యుడు కాదు. భిక్షువులారా! మీరు మంత్ర తంత్రాదులను ఉపయోగించ రాదు. వాటిని నిషేధిస్తున్నాను. అవి నిరుపయోగమైనవి. ఎందుకంటే కర్మసిద్ధాంతం అన్నిటికీ వర్తిస్తుంది. ఎవరైనా సిద్ధులను, మహిమలను ప్రదర్శించాలని ప్రయత్నం చేశారంటే వారికి తథాగతుని సిద్ధాంతం అర్థం కాలేదన్న మాట."

నిస్సారమైన సంసారం

ఒక కవి ఉండేవాడు. అతనికి స్వచ్ఛమైన సత్య దృష్టి అలవడింది. అతడు బుద్ధుని విశ్వసించాడు. బుద్ధుని సిద్ధాంతం అతనికి కష్టకాలంలో ఊరటను, మనశ్శాంతిని కలిగించింది. అతడున్న దేశంలో ఒక అంటు వ్యాధి ప్రబలింది. అనేకులు చనిపోయారు. ప్రజలు భీతి చెందారు. కొంతమంది భయంతో వణికిపోయి, చావు తప్పదని ఆందోళనకు గురియై, మరణ భయంతో నరకయాతనలు పడి మృతిచెందారు. ఇతరులు, రేపు ఉంటామో లేదో అని, సంతోషంతో నేడు గడుపుదామని ఉత్సాహంతో వేడుక చేసుకొన్నారు. కాని అది నిజమైన సంతోషంగాదు. అది తెచ్చిపెట్టుకొన్నది. నటన మాత్రమే. ఇలాంటి సాంసారిక స్త్రీ, పురుషుల మధ్య ఆ కష్టకాలంలో ఈ బౌద్ధ కవి జీవించాడు. కాని అతని మనశ్శాంతి చెక్కుచెదరలేదు. ఎప్పటివలెనే ప్రశాంతమైన మనస్సుతో నిర్వికారంగా ఉంటూ, రోగులకు తన శాయశక్తులా సేవ చేశాడు. మందులిచ్చి వారి బాధలు పోగొట్టాడు.

దిన ఫలాలు

గురువారం -22-3-2018

మేషం: చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. సామాజిక, సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వివాదా లకు దూరంగా ఉండటం ఉత్తమం. ఆనందంగా గడుపుతారు.

వృషభం: ప్రముఖులతో కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. దూరప్రయాణాలు లాభిస్తాయి. అనుకోని విధంగా లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ఉత్తమం.

మిథునం: చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. ఆరోగ్యం పట్ల, వాహనాల నడిపేటప్పుడు నిర్లక్ష్యం తగదు. దీర్ఘకాలిక సమస్యలు.

కర్కాటకం: మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారం కావడంతో ఊరట చెందుతారు. ప్రయాణాలలో తొందరపాటు తగదు. అతిథులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

సింహం: ఆర్థికలావాదేవీలు అనుకూలంగా ఉంటాయి. దీర్ఘకాలిక సమస్యల నుంచి బయటపడటంతో ప్రశాంతత లభి స్తుంది. పాతబాకీలు వసూలవుతాయి. ధనలాభం పొందుతారు.

కన్య: వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. చేపట్టిన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

తుల: కొత్తమిత్రుల పరిచయమవుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

వృశ్చికం: భాగస్వామ్య వ్యాపారాలలో ఎదురైన ఆటుపోట్లు కొంతవరకు సమసిపోతాయి. శ్రమ మీదైతే ఫలితం వేరొకరు పొందుతారు. వివాదాలకు దూరంగా ఉండాలి.

ధనస్సు: ఉద్యోగులకు ప్రోత్సాహం లభిస్తుంది. పాతమిత్రులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం ఉత్తమం. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

మకరం: దీర్ఘకాలిక రుణాల నుంచి విముక్తి లభించడంతో ప్రశాంతంగా ఉంటారు. ఊహించని ఆహ్వానాలు, శుభవార్తలు అందుకుంటారు. ఉద్యోగ ప్రయత్నాలు కొనసాగిస్తారు

కుంభం: బంధువులతో ఏర్పడిన విభేదాలు సమసిపోతాయి. వివాదాలకు, భావోద్వేగాలకు దూరంగా ఉండటం ఉత్తమం. గృహనిర్మాణ ఆలోచనలు కొనసాగిస్తారు.

మీనం: ముఖ్యమైన పనుల్లో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు తగదు. బంధువుల నుంచి కీలక సమాచారం అందుకుంటారు.

మధ్యలో ఆపేస్తే బరువు పెరుగుతామా?



కసరత్తులు చేసే విషయంలో చాలా అపోహలుం టాయి. దానివల్ల కొంతమంది వ్యాయామం చేయడానికి పూర్తిగా దూరమవుతారు. మరికొందరు వ్యాయామం చేయాల్సిన అవసరమే లేదనుకుం టారు. అసలు ఆ అపోహలేంటో, వాస్తవాలేంటో ఒకసారి చూద్దామా!

కసరత్తులు కేవలం బరువు తగ్గడానికే కాదు. శరీ రం దృఢంగా తయారవడానికీ అవస రమే. లావుగా లేకపోయినా సరే ఆరోగ్యంగా ఉండ టానికి రోజూవారి దినచర్యలో కాసేపైనా వ్యాయామం చేయాల్సిందే. అంతేగానీ, లావుగా ఉన్నవాళ్లే వ్యాయామం చేయాలన్న నిబంధన లేదు. క్రమం తప్పకుండా వ్యాయామం చేసి మధ్యలో మానేసినప్పుడు చాలా మందిలో ఇలా జరుగుతుంది. కానీ దానికి మన ఆహారంలో మార్పులు చేసుకోకపోవడమే ముఖ్య కారణం. వ్యాయామం చేస్తున్నప్పుడు శరీరానికి ఎక్కువ శక్తి అవసరం. అందుకే ఆహారం కూడా ఎక్కువగా తీసు కోవడం అలవాటవుతుంది. వ్యాయామం మానేశాక కూడా ఆహారంలో మార్పులు చేసుకోకపోతే... అవసరానికి మించిన కెలొరీలు అంది తొందరగా బరు వు పెరిగిపోతాం. మితంగా ఆహారం తింటూ, ఎంతోకొంత వ్యాయామం చేస్తే సరిపోతుంది.

గంటసేపు వ్యాయామం చేస్తేనే మంచి ఫలితాలుం టాయనేది అపోహ మాత్రమే. చాలా మంది అంత సమయం ఉండదని వ్యాయామం చేయడమే మొదలుపెట్టరు. సమయం ఎక్కువ లేదని వ్యాయామం చేయకుండా ఉండటం కన్నా పది నిమిషాలు దొరకినా ఉపయోగించుకుంటే మంచిది. ఒకేసారి గంటసేపు కేటాయించలేకపోతే పది నిమిషాల విడతల్లో రోజులో మూడు సార్లు వ్యాయామం చేసినా మంచి ఫలితాలుంటాయని చాలా అధ్యయనాలు తేల్చాయి. ఇలా వారం మొత్తం కలిపి కనీసం 250 నిమిషాలు వ్యాయామం కోసం కేటాయిస్తే చాలు.

చరిత్రలో మార్చి 22

1739 : నాదిర్షా ఢిల్లీని ఆక్రమించి నెమలి సింహా సనాన్ని అపహరించాడు.
1868 : అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ బహు మతి గ్రహీత రాబర్ట్ మిల్లికాన్ (మరణం1953)
1946 : బ్రిటిష్ పరిపాలనలో గల జోర్డాన్ కు స్వాతంత్ర్యం లబించింది.
1957 : భారత ప్రభుత్వం శకసంవత్సరాన్ని జాతీయ సంవత్సరంగా స్వీకరించింది.
1960 : ఆర్థర్ లియొనార్డ్ మరియు చార్లెస్ హెచ్ టౌన్స్‌లు లేజర్ పై మొదటి పేటెంట్ హక్కులు పొందారు.
1982 : నాసా యొక్క స్పేస్ షటిల్ "కొలంబియా" కెన్నెడీ అంతరిక్ష కేంద్రం నుండి ప్రయోగిం పబడినది.
2000 : భారత కృత్రిక ఉపగ్రహం ఇన్సాట్-3బి ప్రయోగం విజయవంతం.
2007 : ప్రముఖ భారత తత్వవేత్త ఉప్పలూరి గోపాలకృష్ణమూర్తి మరణం. (జననం:1918)
2009: తెలుగు సినిమా నటుడు తాడేపల్లి లక్ష్మీ కాంతారావుమరణం. తెలుగు సినిమా రంగములో అనేక సాంఘిక, జానపద మరియు పౌరాణిక పాత్రలు ధరించిన కాంతా రావు నిర్దోషి చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశాడు . ఈయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 2000లో రఘుపతి వెంకయ్య అవార్డు ప్రదానం చేసి సత్కరించింది.వీరి స్వీయ చరిత్ర "అనగనగా ఒక రాకుమారుడు".ఇతను మొత్తం 400 పైగా చిత్రాలలో నటించాడు. రామారావు, నాగేశ్వరరావు లకు సమకాలికులుగా కొన్ని సందర్భాలలో వారితో సమానమైన గుర్తింపు పొందారు. దాసరి నారా యణరావు మాటల్లో "తెలుగు చలనచిత్రసీమకు రామారావు, నాగేశ్వరరావులు రెండు కళ్ళైతే , వాటి మధ్య తిలకం వంటివారు కాంతారావు". కాంతా రావు కుమారుడు రాజా, సుడిగుండాలు సినిమాలో నటించారు. ఆ చిత్రానికి ఉత్తమ బాల నటుడిగా నంది అవార్డు అందుకున్నారు.



శ్రీవేంకటేశ్వర వైభవము

మాయావీ పరమానందం, తృక్త్వా వైకుం ఠ ముత్తమమ్!! స్వామి పుష్కరిణీ తీరే, రమయాసహ మోదతే!!


అఖిల బ్రహ్మాణ్డకోటి నాయకుడై సకల చారచర సృష్టికర్తయగు శ్రీమన్నారాయణుడు అపార కారుణ్య సాగరుడగుటచే శ్రీవైకుంఠమును వదలి ఈ కలియుగమునందు కర్మయోగముకూడా లేని మాన వులకు ప్రార్థనామాత్రము చేతనే పురుషార్థ ప్రదానము చేయనాలోచించి ఈ శేషపర్వతమునందు (తిరుమల యందు) శ్రీ వేంకటేశార్చావతారమున వేంచేసియున్నాడని ఇదివరలో చెప్పబడియున్నది. శ్రీ వైకుంఠమునందు శయనముగా వున్న శేషుని ఇచ్చట స్వయంవ్యక్త స్థానములో శేషుని శేషత్వమును పరిపాలిప పీఠముగా యేర్పాటు చేసుకుని, విగ్రహారాధనము, పీఠారాధన పూర్వకము అను శాస్త్రమును పరిపాలించుచూ శేషపర్వతమునందు శ్రీస్వామివారు అవతరించినారు అని సంప్రదాయవేత్తలు పరమానందము నొందుచున్నారు.

సర్వేశ్వరునకు పీఠముగా ప్రకాశించుచున్న ఈ శేషపర్వతము ముప్పది ఆమడలు (రెండువందల నలబది మైళ్లు) పొడుగు, మూడు ఆమడల (ఇరువది నాలుగుమైళ్లు) వెడల్పు కలిగియున్నదని పురాణములు చెప్పుచున్నవి. లౌకికులు మూడువేల అడుగుల యెత్తున్నా కలిగి యున్నదని అంచనా వేయుచున్నారు.

ఈ శేషపర్వతముయొక్క ముఖభాగము వేంకటాద్రి అనియు మధ్యభాగము నృసింహాద్రి అనియు, పుచ్ఛభాగము శ్రీశైలము అనియు పురాణములచే వ్యవహరించబడు చున్నది.

ఈ పర్వతము అనేక పుణ్యతీర్థములు కలదియై 'తీర్థాద్రి' అను నామముతో కూడా వ్యవహరింపబడుచున్నది.

పుణ్య తీర్థములు



పుణ్యతీర్థనామ నిర్వచనము

పుణ్యతీర్థము అనుపదము 'పుణ్య' తీర్థ అను రెండు పదములతో కలిసియున్నది. పుణ్య పదమునకు 'పుణతి = శుభం కరోతి' అను వ్యుత్పత్తిచేత శుభమును చేయు నది అని అర్థము. తీర్థపదమునకు తరస్యసేన అను వ్యుత్పత్తివలన దీనిచేత తరించుచున్నారు అని అర్థము. మరియు నిఘంటుకారులు తీర్థశబ్దము = ఋషిజుష్ట జలమునందు వర్తించును అని చెప్పుచున్నారు. జుష = ప్రీతి సేవనయో: అను ధాతుపాఠమువలన మహర్షుల చేత సేవింపబడిన, ప్రేమింపబడిన జలమునకు తీర్థము అని పేరు. రామకృష్ణ తీర్థము = రామకృష్ణుడను మహర్షి తపస్సుచేయుచూ తన స్నానార్థమై కల్పించుకుని సేవించిన తీర్థము. ఇటులనే కాయరసాయన తీర్థము = శరీర శుద్ధిని, శరీర దార్ఢ్యమును, మహాత్మ సందర్శనమును కలుగజేయు జలముతో విరాజిల్లు తీర్థము. ఈ తీర్థము మహర్షులచేతను, యోగాభ్యాసపరు లచేతను సేవింపబడుతూ ప్రీతిపాత్రమైయున్నది. అందుచే మహర్షులు సేవించుటచేతను ప్రేమించుటచేతను శుభమును కలుగజేయు జలములు పుణ్యతీర్థములు అని తాత్పర్యము.

అట్టి పుణ్యతీర్థములు ఈ శేషపర్వతమునందు (66) అరువది ఆరు కోట్ల తీర్థములు ప్రకాశించుచున్నవి అని బ్రహ్మపురాణము, స్కందపురాణము చెప్పుచున్నవి. ఆ అరువది ఆరుకోట్ల పుణ్య తీర్థములలో ముఖ్యములగు పుణ్యతీర్థములను తెలుసుకొనుట అవసరమైయున్నది.

ధర్మరతి ప్రదములగు పుణ్యతీర్థములు

తమను తీరవాసముచేతను, స్నానములచేతను, పానముల చేతను సేవించిన మానవులకు ధర్మాసక్తిని కలుగజేసి కర్మయోగాది సంపాదన ద్వారా క్రమముగా కృతార్థత కలుగచేయు పుణ్యతీర్థములు (1008) పదివందల యెనిమిదిగా నిర్ణయించబడినది. ఈ తీర్థములు ముఖ్యము లుగా తెలియవలెను.

జ్ఞానప్రదములగు పుణ్యతీర్థములు

తమను సేవించిన మానవులకు సద్జ్ఞానమును కలుగచేసి భక్తియోగసంపాదన ద్వారా క్రమముగా కృతార్థతను కలుగజేయు పుణ్యతీర్థములు (108) నూటయెనిమిదిగా నిర్ణయింపబడినవి. ఇవి పూర్వము చెప్పిన పదివందల యెనిమిది పుణ్యతీర్థములకంటె ముఖ్యములుగా గ్రహింపవలెను.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
గురువారం 22-3-2018

దోమ తెరలు పంపిణీ



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: పట్టణంలోని 23వ వార్డులో ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆదేశాల మేరకు బుధవారం పట్టణ శివారు ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు దోమ తెరలను పంపిణీ చేశారు. వీటిని వార్డు అధ్యక్షుడు బొద్దేడ మురళీ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుద్ద ఈశ్వరరావు, కొయిలాడ సత్యనారాయణ, బుద్ద జోగినాయుడు, కర్రి శివ, భీమరశెట్టి నరేష్, సూరిశెట్టి నాగు తదితరులు పాల్గొన్నారు.

గంభీరం, మేఘాద్రి గెడ్డలను
జీవీఎంసీకి అప్పగించాలి

అసెంబ్లీలో ప్రభుత్వ విప్ గణబాబు



అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

ఎన్‌ఏడి, న్యూస్‌లీడర్:
మహావిశాఖనగరానికి మంచినీరు అందించే అత్యంత ప్రధానమైన మంచినీటి రిజర్వాయర్లు గంభీరం, మేఘాద్రి గెడ్డల నిర్వహణ జీవీఎంసీకి అప్పగించాలని, తద్వారానే ఆశించిన ఫలితాలు సాధించగలమని విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ పెతకంశెట్టి గణబాబు అన్నారు. సెంబ్లీ సమావేశాల్లో బుధవారం గణబాబు మాట్లాడుతూ నియోజకవర్గంతో పాటు నగరంలో మంచినీటి సౌకర్యం కల్పించే అంశాన్ని లేవనెత్తారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా 24X7 మంచినీరు అందించేందుకు వీలుగా ఆ రెండు ప్రాజెక్ట్‌లను జీవీఎంసీకి అప్పగించాలని కోరారు. నగర నడిబొడ్డునున్న ఈ రెండు రిజర్వాయర్లకు ఆయకట్ట లేదని అన్నారు. ఈ నిర్వహణ బాధ్యత ఇప్పటికీ ఇరిగేషన్ శాఖలో ఉందని తెలిపారు. నియోజకవర్గానికి 88 ఎంజీడీ నీరు అవసరం వుందని, ఆ లక్ష్యాన్ని చేరుకునే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి గణబాబు కోరారు.

జాతీయ రహదారుల దిగ్భందాన్ని విజయవంతం చేయాలి

విభజన హామీలను అమలు చేయాలి -చలసాని శ్రీనివాసరావు, దాడి రత్నాకర్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ఢిల్లీలోఉన్న ప్రధాని మోదీకి దడ పుట్టేవిధంగా ప్రత్యేక హెూదా ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందని ప్రత్యేక హెూదా విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఉప్పల చంద్రశేఖర్ కళ్యాణమండపంలో విద్యార్థి ఐక్య కార్యాచరణ సమితి ప్రత్యేక హెూదా తరగతి విభజన హామీల సాధనకై



ప్రత్యేకహెూదాను సంఘీభావం తెలుపుతున్న చలసాని, దాడి

ఏర్పాటైన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ ఏడాది జనవరిలో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 3600కోట్ల రూపాయలను కేటాయిస్తే బీజేపీ ప్రభుత్వం అధికారంలోఉన్న 57వేల కోట్లను కేటాయించారన్నారు. విభజన జరిగిన నష్టాల్లోఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిందిపోయి ఇచ్చిన హామీని నిలుపుకోని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రంలో అన్నిపార్టీలు కలిసి ఉద్యమాన్ని ఉధృతంచేసి తెలుగువారి సత్తాను చాటాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఢిల్లీలో తెలుగుప్రజల ఆత్మగౌరవాన్ని కొంతమంది రాజకీయ నాయకులు తాకట్టు పెడుతుంటే తలదించుకోవాల్సిన అవసరం వస్తుందన్నారు. ప్రత్యేకహెూదా ఉద్యమానికి కలిసిరాని పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠంచెప్పి నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. అమరావతి శంకుస్థాపనకు వచ్చిన ప్రధాని మోదీ గుజరాత్ ప్రజలకంటే ఆంధ్రా ప్రజలు చాలాగొప్పవారిని చెప్పడం జరిగిందని ఆ విషయాన్ని మనం నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమయిందన్నారు. ప్రత్యేక హెూదా ఇస్తే రాయితీతో కూడిన పరిశ్రమలు వస్తాయని వీటివల్ల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు వస్తాయన్నారు. విభజన ఇచ్చిన హామీలను



సమావేశంలో మాట్లాడుతున్న చలసాని

నెరవేర్చాలని అడుగుతుంటే మాటమార్చడం ఎంతవరకు సమంజసమని అన్నారు. వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని విభజన చట్టంలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ముష్టిగా 50కోట్ల రూపాయలచొప్పున విడుదల చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ నెల 22న ప్రత్యేక హెూదా సాధనకోసం చేపట్టనున్న జాతీయ రహదారుల దిగ్బందం కార్యక్రమానికి పార్టీలను పక్కనపెట్టి రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రతీ ఒక్కరూ పాల్గొని తెలుగువారి సత్తా మోదీకి తెలియజేయాలని కోరారు. ప్రత్యేక హెూదా ఉద్యమానికి కలిసిరాని వారందరినీ ఆంధ్రా ద్రోహులుగా పరిగణించాలన్నారు. విద్యార్థులంతా ప్రత్యేకహెూదా ఉద్యమానికి నడుం బిగించాలని పిలుపునిచ్చారు. వైట్ కరస్పాండెంట్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఎందుకు తాత్సారం చేస్తున్నారో అర్థం కావడంలేదన్నారు. సమైక్య ఆంధ్ర ఉద్యమాన్ని లక్షమందితో అనకాపల్లిలో నిర్వహించడం జరిగిందని అదే మాదిరిగా ప్రత్యేకహెూదా ఉద్యమాన్నికూడా అనకాపల్లి నుంచే ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఉద్యమాలద్వారానే మన కావాల్సిన హక్కులు



సమావేశంలో మాట్లాడుతున్న రత్నాకర్

సాధించుకోవచ్చన్నారు. ఉద్యమ రూపంద్వారా కేంద్ర ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని రత్నాకర్ అన్నారు. అంతకు ముందుకు ప్రత్యేకహెూదా విషయమై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు చలసాని శ్రీనివాసరావు సమాధానాలను చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, సీపీఎం పార్టీ రాష్ట్ర నాయకులు కె.లోకనాథం, ఎ.బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కడిమిశెట్టి రాంజీ, ఐఆర్ గంగాధర్, సీపీఐ పార్టీనాయకులు వైఎన్ భద్రం, దొరబాబు, మళ్ల మాధవరావు, వైసీపీ నాయకులు గొర్లి సూరిబాబు, జాజుల రమేష్, వేగి త్రినాథ్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కోట్ని బాలాజీ, జనసేన పార్టీ మహిళా ప్రతినిధులు సుధ, త్రివేణి, ప్రజా సంఘాల నాయకులు కనిశెట్టి సురేష్‌బాబు, దూలం గోపి, అళ్ల ప్రవీణ్, పెద్ద సంఖ్యలో విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు పేదలపక్షపాతి



ఆనందపురంలో చీరలుపంపిణీచేస్తున్న రామానాయుడు

కె.కోటపాడు, న్యూస్‌లీడర్:
మధ్య తరగతి కుటుంబీకుడునైన, భగవంతుడి కృప వలన మాజీఎమ్మెల్యేగానైనా ప్రభుత్వ పథకాలను మీ అందరికీ అందచేసే అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నానని మాడుగుల మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇన్‌చార్జ్ గవిరెడ్డి రామానాయుడు(గోల్డ్) అన్నారు. మండల పరిధి ఆనందపురం, వి.సంతపాలెం, సింగందొరపాలెం, దాలివలస గ్రామాల్లో చంద్రన్న ముందడుగు 'దళితతేజం-తెలుగుదేశం' కార్యక్రమాలు నిర్వహించారు.టీడీపీ నాయకులు బోజంకి సూర్యనారాయణ, వి.ఎస్.నాయుడు, వెలగల సింహాచలం, రొంగలి అమ్మతల్లినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో రామానాయుడు పాల్గొన్నారు. వి.సంత పాలెం ఎస్.సి.కాలనీలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేశారు. దళితులతో సహపంక్తి భోజ నాలు చేశారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో రామానాయుడు మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షాన నిలిచి పలు సంక్షేమపథకాలు అమలు చేస్తున్నారన్నారు. నూటికి నూరుశాతం పేదలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు అందిస్తున్న ఘనత టీడీపి ప్రభుత్వానిదే అన్నారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల దళిత మహిళలతోపాటు ఆర్థికంగా వెనుకబడిన తరగతుల మహిళలకు కూడా తనసొంతసొమ్ముతో ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమాల్లో వైస్ ఎంపీపి బండారు మంగపతి, మండల టీడీపి అధ్యక్ష, కార్యదర్శులు కొరుపోలు జయరాం, బండారు దేముడు బాబు, మాడుగుల నియోజకవర్గం టీడీపి సమన్వయకర్త రొంగలి మహేష్, నాయకులు బొడ్డుఅక్కునాయుడు, దాడి ఎరుకునాయుడు, ఏటుకూరి రాజేష్, చీపరుపల్లి రామారావు, విష్ణు, యర్ల అప్పలనాయుడు, బండారు సన్యాశినాయుడు, రెడ్డి రామస్వామి పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం చంద్రన్న భీమా

మాడుగుల, న్యూస్‌లీడర్:
ముఖ్యమంత్రి చంద్రబాబు నిరుపేదలకు అండగా ప్రవేశ పెట్టిన చంద్రన్న భీమా పథకం పేద కుటుంబాలను ఆదుకుంటుందని మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు అన్నారు. బుధవారం కేజే పురం గ్రామంలో అనారోగ్యంతో చనిపోయిన కొయిలాడ జగ్గఅప్పారావు భార్య స్వాతికి చంద్రన్న భీమా పథకంద్వారా 5వేల రూపాయలు అందించి మిగతా నగదు లక్షా95వేల రూపాయలు బ్యాంకులో జమ అవుతుందన్నారు. అలాగే శ్రీనాధు హరికృష్ణ భార్య కుసుమకు 2లక్షల రూపాయలు వెంటనే బ్యాంకులో జమ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం కేజే పురం గ్రామంలో శ్మశాన అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని పరిమి ధనుంజయ్ అతని స్నేహితులు రామానాయుడును కోరారు. శ్మశాన ప్రాంతాన్ని పరిశీలించి శ్మశాన అభివృద్ధి చేయడం చాలా



నగదు అందిస్తున్న రామానాయుడు

ఆనందంగా ఉందని తనవంతుగా ప్రహరీ నిర్మించడానికి 3 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నానని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంటకోట అప్పారావు, రాపేటి గోవింద, కర్రి నాగమణి, అళ్ల సంతోష్, అళ్ల శివకుమార్, రాపేటి జోగినాయుడు, మద్దాల ప్రసాద్, వేగి గాంధీ, సాలాపు వీరునాయుడు, ఆదారి బాబ్జి, ఆదారి శ్రీనివాసరావు, కాళ్ల సూర్యనారాయణ, భీమామిత్ర నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నట భూషణ్ శోభనబాబు వర్ధంతి వేడుకలు



తుమ్మపాల(అనకాపల్లి), న్యూస్‌లీడర్:
నట భూషణ్ స్వర్గీయ శోభనబాబు 11వ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. స్థానిక విజయరామరాజుపేట వినాయక మందిరంవద్ద శోభనబాబు చిత్రపటానికి పూలమాలలువేసి అభిమానులు ఘన నివాళులు అర్పించారు. శోభనబాబు చిత్ర పరిశ్రమకు మంచి పేరు తెచ్చే ఎన్నో చిత్రాల్లో నటించి అందరిలో సుస్థిరస్థానం సంపాదించుకున్నారని, ముఖ్యంగా కుటుంబ కథా చిత్రాలలో నటించి మహిళల అభిమానాన్ని చూరగొన్న అందాల నటుడు శోభనబాబు అని కొనియాడారు. శోభనబాబు సేవా సమితి అధ్యక్షుడు ముగడ అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బొట్టా నాయుడు, పలకా సత్యనారాయణ, బొబ్బిలి అప్పారావు, అళ్ల రామకృష్ణ, ఎల్లంకి సత్తిబాబు, పలకా రాము, అళ్ల రామచంద్రరావు, అప్పికొండ బ్రదర్స్, పూడి త్రినాథ్, పలకా వరలక్ష్మి, సూరిశెట్టి రాజు, పిల్లి బుజ్జి, బొబ్బిలి సురేష్ పాల్గొన్నారు.

సంపతిపురం రసాయనాల కంపెనీలో పనిచేస్తున్న ముగ్గురు మృతి

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:
రసాయనాల కంపెనీలో పనిచేస్తూ విషవాయువులు మింగిన కారణంగా మూడు రోజుల వ్యవధిలో ముగ్గురు మృతి చెందిన సంఘటనతో మండలంలోని చిట్టియ్యపాలెం దు:ఖసాగరంలో మునిగిపోయింది. గ్రామానికి చెందిన మరో ఏడుగురు వ్యక్తులు అస్వస్థతకు గురై విశాఖలో చికిత్స పొందుతున్నారు. గ్రామస్తులు, బాధిత కుటుంబీకులు అందించిన వివరాలిలా ఉన్నాయి. అనకాపల్లి మండలం సంపతిపురం రెవెన్యూలో ఎస్ఆర్‌బి అనే రసాయనాల తయారీ కంపెనీ కొనసాగేది. ఈ కంపెనీ గత కొన్నేళ్ళుగా మూతపడి ఉంది. ఇటీవల మళ్లీ పున: ప్రారంభించేందుకు యాజమాన్యం సన్నాహాలు చేసింది. దీనిలో భాగంగా కర్మాగారంలోని వ్యర్థాలను తొలగించేందుకు బుచ్చెయ్యపేట మండలంలోని చిట్టియ్యపాలెంకి చెందిన 24 మందిని దినవేతన కార్మికులుగా నియమించుకుని వారిచేత ఈ పనులు చేపట్టారు.ఇలా పనులు చేస్తున్న తరుణంలో వంద టన్నుల డైకాల్షియం ఫాస్పేటును తొలగించాల్సి వచ్చింది.ఈ పనులు చేసిన వారిలో ముగ్గురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.వీరిలో చిట్టియ్యపాలెం గ్రామానికి చెందిన నానిపల్లి గంగరాజు(52) ఉగాది ముందురోజున చనిపోగా, మరో ఇద్దరు లక్కరాజు లక్కరాజు అప్పారావు(48), నానిపల్లి సత్యారావు (28)లను విశాఖ తరలించి చికిత్స అందించారు. మంగళవారం వీరిద్దరూ కూడా చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో చిట్టియ్యపాలెం గ్రామంలో కలకలం మొదలైంది. ఎస్ఆర్‌బి కంపెనీలో పనిచేస్తున్నపుడు విషవాయువులు పీల్చడం కారణంగానే ముగ్గురు కూలీలు మృతి చెందారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఉగాది ముందు రోజు చనిపోయిన వ్యక్తి కుటుంబానికి కంపెనీ యాజమాన్యం కొంత నష్టపరిహారం ఇచ్చింది. మంగళవారం మరో ఇద్దరు చనిపోవడంతో కూలీల కుటుంబాలలో ఆందోళన మొదలైంది. దీంతో అప్పారావు భార్య రాజేశ్వరి ఈ కంపెనీపై అనకాపల్లి పోలీసులు ఫిర్యాదు చేసింది. ఈమె ఫిర్యాదు మేరకు అక్కడి పోలీసులు కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు దర్యాప్తు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మంగళారం మృతి చెందిన అప్పారావు, సత్యారావుల మృతదేహాలకు అనకాపల్లిలో ఎన్టీయార్ వైద్యాలయంలో పోస్టుమార్టం చేయాలని, కంపెనీ ముందు ధర్నా చేయాలని గ్రామస్తులు, బాధిత కుటుంబీకులు నిర్ణయించారు. విషయం తెలుసుకున్న కంపెనీ యాజమాన్యం కొంత మంది ప్రజాప్రతినిధులతో కలిసి రాజీ యత్నాలు ప్రారంభించినట్లు తెలిసింది. రాజీ యత్నాలు ఇంకా కొలిక్కి రాలేదని తెలిసింది. కూలిపనికోసం వెళ్లిన కూలీలు అస్వస్థతకు గురై అకాల మరణం పొందడంతో గ్రామంలో విషాదం అలుముకుంది. మృతులందరూ నిరుపేదలు కావడం, వీరిపై ఆదారపడి భార్యాపిల్లలు ఉండడంతో గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు రంగప్రవేశం చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చంద్రబాబు మనువడు దేవాన్స్ జన్మదిన వేడుకలు



కేక్ కటింగ్ చేస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు మనుమడు, మంత్రి లోకేష్ తనయుడు దేవాన్ష్ జన్మదిన వేడుకలు బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్‌చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మళ్ల సురేంద్ర, కొణతాల వెంకటరావు, కొణతాల రత్నకుమారి, కొణతాల నూకునాయుడు, గణపతి, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల లబ్దిదారులంతా డీడీలు తీసుకోవాలి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధికార ప్రతినిధి బొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతున్న సత్యనారాయణపురంలో ఎన్టీఆర్ హౌసింగ్ స్కీంకింద మంజూరైన 2520 ఇళ్లకుగాను ఇంకా 350 మంది లబ్దిదారులు డీడీలు తీయాల్సి ఉందన్నారు. అదేప్రాంతంలో ఇంకా 1700 ఇళ్లులు, కేఎన్ఆర్‌పేటలో 1088 ఇళ్ల మంజూరు అవుతున్నాయని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ చెప్పారన్నారు. ఇళ్ల మంజూరు అయిన లబ్దిదారులు డీడీలు చెల్లించేలా నాయకులంతా కృషి చేయాలని కోరారు. అలాగే జీవీఎంసీ పరిధిలో ఎక్కడ మట్టిరోడ్లు లేకుండా ఆ రోడ్లను సీసీ రోడ్లుగా మార్చేందుకు జీవీఎంసీకి రుణం మంజూరు అయిందన్నారు. ఈ సమావేశంలో బీఎస్ఎంకె జోగినాయుడు, కొణతాల రత్నకుమారి, డాక్టర్ కె.సత్యవతి, బోడి వెంకటరావు, గొర్లి శేఖర్, గోపాలరావు, టీపీఆర్‌వో రజని, హౌసింగ్ అధికారులు, వార్డుల అధ్యక్షులు పాల్గొన్నారు.

హరిశ్చంద్ర విగ్రహానికి సర్పంచ్ అప్పారావు విరాళం



మాడుగుల, న్యూస్‌లీడర్:
కేజే పురం గ్రామంలో పరిమి ధనుంజయ్, ఆదారి మహలక్ష్మినా యుడు, కాళ్ల జగన్ అతని స్నేహితులు గ్రామంలో విరాళాలు సేకరిస్తూ శ్మశానాన్ని ఆహ్లాదకరంగా చేయడానికి రాత్రి, పగలు శ్రమిస్తున్నారని ఈ పరిస్థితి గమనించి కేజే పురం సర్పంచ్ పెంటకోట అప్పారావు హరిశ్చంద్ర విగ్రహానికి బుధవారం 20వేల రూపాయలు ఆర్థిక సాయం పరిమి ధనుంజయ్ తన స్నేహితులు అందజేశారు. శ్మశానం ఈ విధంగా అభివృద్ధి చేయడం చాలా ఆనందంగా ఉందని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఇలాంటి యువకుల శ్రమవల్లే సాధ్యం అవుతుందని సర్పంచ్ అప్పారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీఎస్ అప్పారావు, వీకేపీ అప్పారావు, సాలాపు వీరునాయుడు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదల ఆయుధం అయితే విజయం సొంతం

శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రిన్సిపాల్ సూర్యనారాయణమూర్తి



పతకాలు సాధించిన శ్రీచైతన్య విద్యార్థులు

నర్సీపట్నం, న్యూస్‌లీడర్:
పట్టుదల ఆయుధం అయితే విజయం మన సొంతం అవుతుందని నర్సీపట్నం శ్రీ చైతన్య ఆంగ్ల మాధ్య పాఠశాల ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి అన్నారు. స్థానిక శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు ఐఎన్‌టిఎస్ఓ(ఇంటర్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్), ఎస్ఓఎఫ్(సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్) ఒలింపియాడ్లలో మన సత్తా చూపి విజయకేతనాన్ని ఎగురవేశారు. కిందటి నెల జరిగిన రెండవ స్థాయి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపి 84 స్వర్ణ 18 రజిత 20 కాంస్య పతకాలు సాధించారు. 7వ తరగతికి చెందిన కూనిశెట్టి రుషికేష్ జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపి ల్యాప్‌టాప్‌ను కైవసం చేసుకోగా ఐదుగురు విద్యార్థులు సైంటిఫిక్ కాలుక్యులేటర్లు ఏడుగురు గణిత పరికాల పెట్టెలు, వాచీలు గెలుపొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో సంస్థ ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి, ప్రాంతీయ సంచాలకులు శ్రీమాకిరెడ్డి రమణ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన సభలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒలింపియాడ్ ప్రోగ్రామ్ ద్వారా తమ సంస్థ విద్యార్థులు అన్ని ప్రతిభా పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు చూపిస్తున్నారని, అందుకు ముఖ్య కారకులైన ఉపాధ్యాయులు నిరంతరం కృషిని అభినందించారు. పట్టుదల ఆయుధం అయితే విజయం సొంతం అవుతుందని శ్రీచైతన్య విద్యార్థులు నిరూపించారన్నారు. ప్రత్యేక బహుమతులు గెలుపొందిన విద్యార్థులను సంస్థ ఏజీఎం సురేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బ్రాంచ్ డీన్ సంతోష్, ఇన్‌చార్జ్ మైథిలి, సత్యప్రభ, సురేంద్ర, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఛలో విజయవాడను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సంతోష్‌కుమార్

పరవాడ, న్యూస్‌లీడర్: వీఆర్ఏల వేతనాలను ప్రభుత్వం వెంటనే పెంచాలని కోరుతూ ఈ నెల 22వ తేదీన నిర్వహిస్తున్న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని వీఆర్‌ఏలంతా పాల్గొని విజయవంతం చేయాలని వీఆర్‌ఏ సంఘం మండల అధ్యక్షుడు సంతోష్‌కుమార్ కోరారు. పరవాడలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ 5న ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహించినప్పుడు వేతనాలు పెంచుతామని చెప్పిన ప్రభుత్వం దానికి సంబంధించిన జీవోను ఇప్పటి వరకు విడుదల చేయలేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం వీఆర్‌ఏల సమస్యలను, ఇబ్బందులను గుర్తించాలని కోరారు. ఈ సమావేశంలో జె.సన్యారావు, నర్సింగ్, బండారు అప్పారావు, బాబూరావు, శంకరావులు పాల్గొన్నారు.

ఛలో విజయవాడ విజయవంతం చేయాలి

రావికమతం, న్యూస్‌లీడర్: ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 22న చేపట్టే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ రెవెన్యూ సేవకుల సంఘం డివిజన్ అధ్యక్షుడు మోసా రామకృష్ణ, మండల సంఘం అధ్యక్షుడు నక్కా అప్పారావు కోరారు. దీనికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛలో విజయవాడ చేపట్టినప్పుడు రెవెన్యూశాఖా మంత్రి కెఈ కృష్ణమూర్తి తమకు వేతనం రూ.10,500కు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. ఈ నెల 22న చలో విజయవాడ చేపడుతున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు తొత్తల అప్పారావు ఉన్నారు.

జనుము సాగుపై రైతుల ఆసక్తి

గొలుగొండ, న్యూస్‌లీడర్: జోగుంపేట, గొలుగొండ, చిన్నయ్యపాలెం, కొత్తమల్లంపేట, ఏఎల్‌పురం, చోద్యం, అమ్మపేట గ్రామాల్లో సుమారు 400 ఎకరాల్లో రైతులు జనుము సాగు చేపడుతున్నారు. ఖరీఫ్ అనంతరం ఈ పంట వేయడంపై రైతులు ఆసక్తి చూపుతారు. తక్కువ ఖర్చుతో పాటు పంట పూర్తయ్యే సమయం కూడా తక్కువ కావడంతో రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారు. ఎకరాకు రూ.2వేలు పెట్టుబడి పెడితే రూ.10వేల వరకు ఆదాయం వస్తుందని, మరో ఇరవై రోజుల్లో పంట చేతికందుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

రాములవారి కళ్యాణానికి ఏర్పాట్లు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: ఈ నెల 25వ తేదీన నిర్వహించే సీతారాముల కళ్యాణ మహెూత్సవానికి ప్రతీ గ్రామంలోని రామాలయాలు ముస్తాబు అవుతున్నాయి. సంవత్సరాది జరిగిన 9వ నవమిరోజున వచ్చే శ్రీ రాములవారి కళ్యాణాన్ని సంవత్సరాది మరునాటి నుంచి పలు గ్రామాల్లో రామాలయాలవద్ద పెళ్లిరాటలువేసి తాటాకు పందిళ్ల వేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో కళ్యాణానికి రండి అని శుభలేఖలుకూడా పంచడం విశేషం. తెలుగు సంవత్సరాదిలో మొదటి పండగ రాములవారి కళ్యాణం కావడంతో గ్రామాల్లో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కళ్యాణంవద్దే గ్రామస్తులంతా సహపంక్తి భోజనాలు చేసేందుకు అన్నసమారాధన కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.


కుసుమ హరానాధ్‌ల కళ్యాణం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: శ్రీ కుసుమ హరనాధుల లీలా కళ్యాణం ఈ నెల 25న నిర్వహిస్తున్నట్లు ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. కుసుమహరనాధుల 1008 రోజుల అఖండనామ భజనలు 100 రోజులు పూర్తయిన సందర్భంగా కళ్యాణం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులంతా పాల్గొనాలని కోరారు.

పద్య పఠన పోటీల్లో గిరి విద్యార్థినుల ప్రతిభ

నాతవరం, న్యూస్‌లీడర్:
విద్యతో పాటు ఇతర రంగాల్లో విద్యార్థులు రాణించాలని ఎంఇఓ టి.అమృతకుమార్ కోరారు. స్థానిక సన్‌సైన్ పాఠశాలలో విద్యార్థులకు రెండు రోజుల పాటు పద్య పఠన పోటీలు నిర్వహించారు. వీటికి 14 పాఠశాలల నుంచి 48 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీటిలో సరుగుడు పాఠశాలకు చెందిన గిరిజన విద్యార్థులు జుర్రా ప్రదీక్ష, జుర్రా నీలిమ, ఆరవ తరగతి చదువుతున్న పేయ్యాల రేవతి, పేయ్యాల అనిత పద్యపఠన పోటీల్లో ప్రతిభ కనబరిచారు. వీరిని ఎంఇఓ అభినందించారు. సన్‌సైన్ పాఠశాల కరస్పాండెంట్ అరవ సునీల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ




అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని వైఎంవీఏ రమాకుమారి హాలులో వాసవి వనితా క్లబ్ ఉగాది వేడుకలు బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అలాగే మహిళలకు నిర్వహించిన ఆటల పోటీల్లోని విజేతలు పి.స్వాతి, అనుపమ, వర్షాస్‌లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ రీజియన్ చైర్మన్ రామ్మూర్తి, చైర్మన్ వి.రత్నావళి, ప్రెసిడెంటు వెలగా సుశీల, సెక్రటరీ కొల్లూరి పూర్ణిమ, ట్రెజరర్ సూరే సునీత, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రైతు రథం ట్రాక్టర్లకు దరఖాస్తు చేసుకోండి

రోలుగుంట, న్యూస్‌లీడర్:
వ్యవసాయశాఖ ద్వారా అందించే రైతు రథం ట్రాక్టర్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పి.విజేత తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రెండో విడతలో ప్రభుత్వం రైతు రథం పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. వ్యవసాయ పరికరాలను రాయితీపై అందిస్తున్నామని రాయితీపై ఆయిల్ ఇంజిన్లు ట్రాక్టర్లకు సంబంధించి దమ్ము, దుక్కుసెట్లు, మినీ ట్రాక్టర్లు, పవర్ టిల్లర్‌లు తదితర వాటిని అందిస్తున్నామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: వాహనాలు నడిపే వారంతా తప్పకుండా ట్రాఫిక్ నిబంధలనలు పాటించాలని పట్టణ ట్రాఫిక్ సీఐ కిరణ్‌కుమార్ కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ మన బాధ్యత అనే పేరుతో బహుజన సమాజ్‌వాదీ పార్టీ ఇన్‌ఛార్జి సూదికొండ మాణిక్యాలరావు ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను బుధవారం సీఐ విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బోనగిరి శ్రీనివాసరావు, డీబీవీపీ రాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాడీ బిల్డింగ్ పోటీలకు రిఫరీగా సోమునాయుడు

తుమ్మపాల(అనకాపల్లి), న్యూస్‌లీడర్: అస్సాం రాష్ట్రం గౌహతిలో ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు జరిగే ఇండియన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సీనియర్ నేషనల్ బాడీ బిల్డింగ్ పోటీలకు రాష్ట్రం నుంచి అనకాపల్లి గవరపాలెంకు చెందిన కోరిబిల్లి సోమునాయుడు రిఫరీగా ఎంపికయ్యారు. సోమునాయుడు గతంలో జిల్లా, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలలో పలు పతకాలు సాధించారు. పోటీలకు రిఫరీగా సోమునాయుడు నియమితులు కావడంపట్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు కోలపర్తి శ్రీనివాసరావు, కర్రి రామకృష్ణ, కె.చంద్రశేఖర్, ఎంఎస్ఎస్ అప్పారావు, అములోజు శ్రీను అభినందనలు తెలియజేశారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

రైల్వే డీజిల్ లోకోషెడ్‌కు ఐఎస్‌వో సర్టిఫికెట్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : తూర్పుకోస్తా రైల్వే వాల్తేరు డివిజన్‌కు చెం దిన విశాఖలోని డీజిల్ లోకోషెడ్ మరో మైలురాయికి చేరింది. అత్య ధిక లోకో మోటివ్‌ల నిర్వహణ, బ్రేక్ డౌన్ నిర్వహణ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యధిక లోకోల సమగ్ర పరిశీలన వంటి అంశాలకు సంబంధించి అత్యంత శక్తి సామర్థ్యాల గల నిర్వహణ వ్యవస్థగా ఇంట ర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డేజేషన్ సర్టిఫికెట్‌ను సొం తం చేసుకుంది. ఈ సందర్భంగా డీఆర్ఎం మథుర్ మాట్లాడు తూ ఐఎస్‌వో సర్టిఫికెట్ పొందడం ద్వారా డీజిల్ లోకోషెడ్ చరిత్ర మరోమైలు రాయికి చేరిందన్నారు. భారతీయ రైల్వేలో అతిపెద్ద లోకోషెడ్‌గా గుర్తింపు పొందడమే కాకుండా ప్రతిష్ఠాత్మక అవార్డులను సొంతం చేసుకోవడం విశేషమన్నారు.

గాజువాక ఆర్టీసీ డిపోలో మైక్యూర్ ఉచిత వైద్య సేవలు



వైద్య పరీక్షలు చేస్తున్న మైక్యూర్ వైద్యులు

గాజువాక, న్యూస్‌లీడర్ : గాజువాక ఆర్టీసీ డిపో డ్రైవర్లు , కండెక్టర్లు ఇతర సిబ్బందికి మైక్యూర్ ఆసుపత్రి వైద్యులు ఉచిత బీపీ, మధుమేహ నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన వచ్చింది. సుమారు 180 మంది ఈ ఉచిత సేవలను అందుకున్నారు. ఆర్టీసీ కార్మికులు తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలంటే ఇటువంటి ప్రాథమిక వైద్య పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని డిపో మేనేజర్ పీకే రంగప్రసాద్ అన్నారు. ఈ శిబిరంలో గాజువాక డిపో అసిస్టెంట్ మేనేజర్ పీపీఎస్. శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ బి.బి.వి. ప్రసాద్,అసిస్టెంట్ మేనేజర్ జి.వి.గౌరీతో పాటు మైక్యూర్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన వీచికలు




విజయనగరం, న్యూస్‌లీడర్ : విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథపఠనం ఎంతో అవసరమని జిల్లా వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె.పి. ఈశ్వర్ పేర్కొన్నారు. సంఘ సర్వసభ్య సమావేశంలో భాగంగా సంఘ కార్యాలయంలో ప్రతినిధుల సౌలభ్యం కోసం గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానాన్ని పెంపొం దించే గ్రంథాలు, వర్తమాన విషయాలనను అందించే వార్తాపత్రికలు అన్ని వయసులవారు చదవాల ని సూచించారు. జిల్లా వయోవృద్ధుల సంఘ కార్యాల యంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసేందుకు వేలుగా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మున్సిపల్ మాజీ కౌన్సిలర్, ధార్మికవేత్త అయిన మేకా కాశీవిశ్వేశ్వరుడు అందించారన్నారు. సంఘ కార్యాలయానికి నిత్యం సాయంత్రం వేళల్లో వచ్చే ప్రతినిధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వయోవృ ద్ధులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై జిల్లా అధికారుల సమన్వయంతో పనిచేస్తున్నామన్నారు. వయోవృద్ధులను నిర్లక్ష్యానికి గురిచేసి, సక్రమంగా సేవలు అందించని కుమారులు,కుమార్తెలపై తమకు సమా చా రం అందిస్తే జిల్లా న్యాయ, పోలీసు అధికారుల దృష్టికి తీసుకువచ్చి చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్య దర్శి గిడుతూరి పైడితల్లి, ప్రతినిధులు మేకా కాశీవిశ్వే శ్వరుడు, అల్లంకి బసవమూర్తి, పట్నాయక్ పాల్గొన్నారు.

ఏయూలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం

ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం వార్షిక బడ్జెట్‌ను రూ 483 కోట్ల రూపాయలతో వర్సిటీ పాలకమండలి ఆమోదించింది. సోమవారం సాయంత్రం విజయవాడలో జరిగిన ఏయూ పాలక మండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దీనిలో భాగంగా 2018-19 ఆర్థిక సంవత్సరానికి వర్సిటీ వార్షిక బడ్జెట్‌ను 483.91 కోట్లతో తయారు చేశారు. వర్సిటీ అంతర్గత నిధుల నుంచి 170 కోట్లు సమకూర్చుకోవలసి ఉంది. ప్రభుత్వం బ్లాక్ గ్రాంట్ రూపంలో రూ 313 కోట్లు అందించనుంది. వీనికి సంబంధించిన వివరాలను ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు తెలియజేశారు.ప్రధానంగా వర్సిటీలో రీసెర్చ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇంజనీరింగ్ కళాశాలలో న్యూ క్లాస్‌రూమ్ కాంప్లెక్స్ నిర్మాణం, విజయనగరం పీజీ కేంద్రంలో విద్యార్థిని, విద్యార్థులకు వేర్వేరుగా వసతిగృహాలు నిర్మాణం, నార్త్ క్యాంపస్‌లో జిమ్నాజియం నిర్మాణం, ఇంజనీరింగ్ కళాశాల క్రీడా మైదానాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నారు. సమావేశంలో రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, ఉన్నత విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ఆదిత్య నాథ్‌దాస్, కాలేజియేట్ విద్యా కమిషనర్ సుజాత శర్మ, సభ్యులు ఆచార్య ఎం.పప్రాద రావు, జి.శశిభూషణ రావు, కె.రామ్మోహన రావు, ఎస్.బాబయ్య, సురేష్ చిట్టినేని, డాక్టర్ పి.సోమనాథ రావు తదితరులు పాల్గొన్నారు.

హిజ్రాలకు పింఛన్లు : ఎమ్మెల్యే వెలగపూడి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : హిజ్రాలకు రూ.1500 పింఛన్ అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది. ఏప్రిల్ 1 నుండి పెన్షన్ తీసుకునేవాళ్ళు ఈ నెల 25వ తేదీలోగా కేజీహెచ్ నుంచి సెర్టిఫికెట్ తీసుకొని, ఆ సర్టిఫికెట్‌తో పాటు ఆధార్, రేషన్ కార్డు జెరాక్స్ కాపీలను జీవీఎంసీ యూసీడీ అధికారులకి అందజేసినట్లైతే ఏప్రిల్ నెల నుంచి పెన్షన్ తీసుకోవచ్చని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు తెలిపారు

28నుంచి బీచ్‌రోడ్డులో యూచింగ్ ఫెస్టివల్

ఏర్పాట్లను పర్యవేక్షించిన పోర్టు చైర్మన్ కృష్ణబాబు


ఏర్పాట్లను ఏజెన్సీ ప్రతినిధులను అడిగి తెలుసుకుంటున్న కృష్ణబాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : బీచ్ రోడ్డు జట్టీ వద్ద ఈనెల 28నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న వైజాగ్ యాచింగ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పోర్టు చైర్మన్ కృష్ణబాబు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రతినిధులను ఆయన ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐఎఫ్ఆర్ సమయంలో అభివృద్ధి చేసిన బీచ్‌రోడ్డులో ప్రయాణికుల జట్టీ వద్ద ఇంటర్నేషనల్ యాచింగ్ ఫెస్టివల్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించేందుకు చేయడం అయిందని పేర్కొన్నారు. ఈ ఫెస్టివల్ విజయవంతం అయ్యేందుకు పోర్టు నుంచి అన్ని విధాల సహకారం అందుతుందన్నారు. ఈ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు 50,100,150 సీట్ల నౌకలు రానున్నట్టు ఏజెన్సీ వర్గాలు తెలిపారు

భోగాపురం విమానాశ్రయానికి సింహాద్రి అప్పన్న పేరు పెట్టాలి


రేవతికుమారికి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఉత్తరాంధ్ర జిల్లాలో విశాఖ స్మార్ట్ సిటీకి దగ్గరలో గల విజయనగరం జిల్లా భోగాపురం గ్రామం వద్ద కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి ఉత్తరాంధ్ర ఇలవేల్పు అయిన శ్రీవరాహ లక్ష్మీ నరసింహస్వామి పేరు పెట్టాలని కోరుతూ శ్రీ సింహాద్రి అప్పన ప్రచార సమాఖ్య సంఘం సభ్యులు విశాఖ సాక్షి దినపత్రిక బ్రాంచి మేనేజర్ కె.రేవతి కుమారికి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ ఈ విషయాన్ని సాక్షి యాజమాన్యానికి, రాష్ట్ర ప్రముఖులకు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సనపల నారాయణస్వామి, జివి.రమణ, ఎస్‌రామన్న, రవికుమార్‌స్వామి, భానుప్రకాష్, బాలకృష్ణ, రమేష్, ధనుంజయస్వామి, సి.కళ్యాణ్‌కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

సెంచూరియన్ యూనివర్సిటీ వీసీ ఆచార్య జిఎస్ఎన్ రాజు


గంట్ల శ్రీనుబాబును సన్మానిస్తున్న ఆచార్య జీఎస్ఎన్ రాజు,రిజిస్ట్రార్ పల్లవి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ప్రతి ఒక్క విద్యార్థి తమ తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేస్తూ వారి కలలను నెరవేర్చాల్సిన బాధ్యత సంపూర్ణంగా స్వీకరించాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య జిఎస్ఎన్ రాజు పిలుపు నిచ్చారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం స్వీకరించిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబును సెంచూరియన్ యూనివర్సిటీ ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రం అందచేసింది. ఈ సందర్భంగా వీసీ రాజు మాట్లాడుతూ ప్రతిభా పాటవాలు ఎక్కడ, ఎవరికి వున్నా వారిని ప్రోత్సహించాల్సిందేనన్నారు. జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తునే సమాజాభివృద్ధిలో సేవలు అందించడం అభినందనీయమన్నారు. అనేక జాతీయ , రాష్ట్ర స్థాయి పురస్కారాలు పొందిన శ్రీనుబాబును సత్కరించాలని తమ యాజమాన్యం భావించిందన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ పల్లవి మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యను అందించడంతో పాటు ప్రతిభావంతులను గుర్తించాల్సిన బాధ్యత కూడా తమపై వుందన్నారు. సెంచూరియన్ తరపున శ్రీనుబాబును సత్కరించుకోవడం ఆనందం కల్గించిందన్నారు. సన్మానగ్రహీత వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సెంచూరియన్ యూనివర్సిటీ తరుపున తనను సత్కరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్టు చెప్పారు. విద్యార్థులు తాము కోరుకున్న విధంగా ఉన్నత విద్యాభ్యాసం సాగిస్తూ అపారమైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. తద్వారా తమ తల్లిదండ్రులకు, గ్రామాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. విజయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు విద్యార్థి దశలోనే శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. అనంతరం గంట్ల శ్రీనుబాబును వీసీ రాజు, రిజిస్ట్రార్ పల్లవి, డీన్ రమణరావు, ప్రొఫెసర్ శాంతమ్మ తదితర్లు చేతుల మీదుగా ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ బోధన బోధనేతర అధ్యాపకులు, ఆయా తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.

యువజన సంఘాల బలోపేతానికే నూతన సంఘాల ఏర్పాటు

సెట్విజ్ ముఖ్య కార్య నిర్వాహణాధికారి సత్యనారాయణ


సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

విజయనగరం, న్యూస్‌లీడర్ : జిల్లాలో యువజన సంఘాలను బలోపేతం చేయుట, నూతన సంఘాల ఏర్పాటుకు ప్రోత్సహించడం జరుగుతుందని సెట్విజ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.సత్యనారాయణ తెలిపారు. సెట్విజ్ కార్యాలయంలో సిఇఓ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఇఓ మాట్లాడుతూ యువజన సంఘం ఏర్పాటుకు కనీసం ఏడుగురు సభ్యులతో రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. 18 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని, జిల్లా వాసులై ఉండాలన్నారు. ఆధార్, రేషన్‌కార్డు నకలు దరఖాస్తుకు జతచేయాలన్నారు. రూరల్ వారికి ఆదాయ పరిమితి రూ.81వేలు, అర్బన్ ఏరియా వారికి ఒక లక్ష మూడువేల రూపాయలు ఉండాలని, ఆదాయ ధృవీకరణ పత్రం సమర్పిం చాలన్నారు. యువజన సంఘానికి దరఖాస్తు చేయువారు మొక్కలు నాటుట, పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల వినియోగాన్ని ప్రోత్సహించుట, రక్తదాన శిబిరాలు నిర్వహిం చడం అవయవదాన అవగాహన సదస్సులు ప్రోత్సహించడం, బడిఈడు పిల్లలను బడికి పంపడం మొదలగు ప్రజా ప్రయోజన సేవలు చేయుటకు సంసిద్ధులై ఉండాలన్నారు. ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేయు వారికి, స్పోర్ట్స్ లీగ్ పోటీలలో పాల్గొన్న వారికి స్పోర్ట్స్ కిట్లు యువజన సర్వీసుల శాఖ తరపున ఉచితంగా అందజేయడం జరుగు తుందన్నారు.యువజన సంఘాలు రిజిస్ట్రేషన్ చేసుకు న్న వారికి వృత్తి విద్యా శిక్షణలు ఇవ్వబడుతుందన్నారు. సాం ఘిక సంక్షేమ కార్యక్రమాలు చేయుటకు ఆశక్తి కలిగివుండాలన్నారు. అనంతరం యువజన సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాల వివరాలను వివరించారు. నిరుద్యోగ యువతకు ప్రీ ఆర్మీ ఉచిత శిక్షణా కార్యక్రమాల ద్వారా ఉద్యోగాలు, ఉపాధి కల్పించబడుతుందన్నారు. 18 నుండి 21 సంవత్సరాల వయస్సు కలిగి ఉన్నవారు 10 ప్లస్2తో పాటు ఆర్మీకి కావలసిన విద్యార్హతలు, పుట్టినతేదీ, కులం, కారెక్టర్ మొదలగు సర్టిఫికెట్స్ ఉండాలన్నారు. ఆర్మీలో సోల్జర్, సోల్జర్ టెక్నికల్, సోల్జర్ క్లర్క్, సోల్జర్ స్టోర్ కీపర్, సోల్జర్ నర్సింగ్ అసిస్టెంట్ మొదలగు ఉద్యోగాలకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. యువజన సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా 2017 సంవత్సరంలో జిల్లాలోని యువతని ఎవరెస్ట్ శిఖరం అధిరోహించుటకు ఎంపికచేసి పంపించామన్నారు. యువజన సర్వీసుల శాఖ ద్వారా ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్స్చేంజి ప్రోగ్రాం, ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజి ప్రోగ్రాం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. . యువజన సంక్షేమ కార్యక్రమాలు ఒక సంవత్సరం చేపట్టిన యువతకు మార్గదర్శక సూత్రాలను అనుసరించి స్పోర్ట్స్ కిట్స్ ఇవ్వబడునన్నారు. ఇతర వివరాలకు 08922-273768గాని, సెట్విజ్ కార్యాలయంలో వున్న యువజన సంక్షేమ అధికారిని గాని సంప్రదించవచ్చన్నారు.

బియ్యం తరలింపులో మిల్లర్ల అవస్థలు

కురుపాం న్యూస్‌లీడర్: పౌరసరఫరాలశాఖ అధ్వర్యంలో కొనుగోలు చేసిన ధాన్యం మరపట్టగా వచ్చిన బియ్యం తరలింపునకు మిల్లర్లు అష్టకష్టాలు పడుతున్నారు. సిద్ధమైన బియ్యాన్ని అప్పగించడానికి అధికారుల ఆదేశాలు కోసం వారాలు తరబడి ఎదురుచూడాల్సిన దుస్థితి ఎదుర్కొంటున్నారు. జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 52,409 మంది రైతుల నుండి రూ. 4 లక్షల 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. సేకరించిన ధాన్యాన్ని ప్రభుత్వ గిడ్డంగులో నిల్వ చేసి రైస్‌మిల్లుల సామర్థ్యం మేరకు తరలింపులు చేసి మరపట్టిస్తే ఇబ్బందులు లేకపోవడంతోపాటు అక్రమాలకు అవకాశం ఉండేది కాదు. అలా కాకుండా సేకరించిన ధాన్యాన్ని ఆయా ప్రాంతాలలోని మిల్లులకు నేరుగా తరలించి అధికారులు చేతులు దులుపుకున్నారు. మిల్లులో ధాన్యం సామర్థ్యానికి తరలింపు చేయడంతో ఆరుబయట ధాన్యం నిల్వలు పేరుకుపోవడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఎండకు ఎండడం, వానకు తడవడం లోతట్టు సమస్యలతో తేమబారి, రంగుమారడం ఎలుకల ప్రవేశం, తదితర అదనపు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. కారణంగా నాణ్యత దెబ్బతిని అదనపు తరుగుతో లక్షలాది రూపాయల నష్టాలు మిల్లర్లు గురవుతున్నారు. మిల్లర్ల నుండి దశలవారీగా 2.20 మెట్రిక్ టన్నుల బియ్యం పౌరసరఫరశాఖకు జమకావాల్సి ఉంది. ఉన్న గోదాముల నిల్వ సామర్థ్యం 1.12 మెట్రిక్ టన్నులు ప్రతి నెలా ఎంఎల్ఎస్ పాయింట్లకు రేషన్‌కోసం తరలింపు, అదనపు సదుపాయం ఈ విషయమై శాఖపరంగా వాస్తవ పరిస్థితులు గురించి వ్యవహరిస్తే సమస్య ఈ మేరకు జఠిలమయ్యేది కాదు. మిల్లర్ల నుండి సూదూరంలో ఉన్న గోదాములకు తరలింపు తిరిగి అక్కడ నుండి సూదూరంలో ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్లకు తరలింపు చర్యలు వలన సదరు అధికారులు ముడుపులు అందుకోవడానికి సదుపాయంగా ఉన్న అనవసర రవాణ ఖర్చుల భారం ప్రభుత్వంపై పడి ప్రజాధనం దుర్వినియోగానికి కారణమవుతుంది. ఈ విషయమై శాఖ పంమైన సముచిత చర్యలు వెలువడతాయని మిల్లర్లు ఆశిస్తున్నారు

అగ్ని బాధితులకు ఆర్థిక సాయం


బాధితులకు విరాళం అందజేస్తున్న యువకులు


కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్: మండలంలో గల యలమంచిలి గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో పూరిళ్లు కాలి నష్టపోయిన అల్లబోయిన మల్లేసు, ఎస్. జోగులు కుటుంబాలకు ఆ గ్రామ యువకులు రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన యువజన సంఘం సభ్యులు విరాళాలు సేకరించి బాధితులకు అందజేశారు.

పల్స్ సర్వేలో పేరున్న వారికే సంక్షేమ పథకాలు


మండల సమావేశంలో సమస్యలపై ప్రశ్నిస్తున్న సభ్యులు

కోటబొమ్మాళి, న్యూస్‌లీర్ : ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన జాతీయ పల్స్ సర్వేలో పేర్లు ఉన్న వారికే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తిస్తాయని సీఎస్‌డీటీ బివివిఎన్. రాజు, ఎంపీడీఓ ఎం. రేణుక తదితర అధికారులు తెలిపారు. స్థానిక మండలపరిషత్ సమావేశమందిరంలో మండల పరిషత్ అధ్యక్షుడు తర్ర రామక్రిష్ణ అధ్యక్షతన జరిగిన మండలపరిషత్ సర్వసభ్య సమావేశం లో సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు అధికారులు పై విధంగా వివరణ ఇచ్చారు. రేషన్ కార్డుల మంజూరులో కొత్తగా ధరఖాస్తు చేసుకున్న వారి పేర్లు మరి యే ఇతర కార్డులలో ఉండకూడదని, ఒక వేల అలా ఉంటే మీ సేవా కేంద్రాల్లో వాటిని రద్దు చేసి ధరఖాస్తు చేసుకోవాలని సీఎస్‌డీటీ సూచించారు. ఈ సమావేశంలో పలు శాఖల పనితీరుపై సభ్యులు ప్రస్తావించారు. మండల ఉపాధ్యక్షుడు కల్లి నాగయ్యరెడ్డి, రేగులపాడు, హరిశ్చంద్రపురం ఎంపీటీసీలు డి. చిన్నమ్మడు, యు వనజాక్షి, సర్పంచ్‌లు రొక్కం సూర్యప్రకాశ్, జి. నాగభూషనరావు, గొండు లక్ష్మణరావు, కోప్సన్‌మెంబర్ ఎన్.హరిహరరాజు పాల్గొన్నారు.

అన్ని మండలాల్లో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు



విజయనగరం, న్యూస్‌లీడర్ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ కృషికి ఏప్రిల్ 14న జరిగే 127వ జన్మదిన వేడుకల సంద్భంగా జిల్లాలోగల అన్ని మండలాలో వారి విగ్రహా లను నెలకొల్పటానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ డాక్టర్ శోభా స్వాతి రాణీ నిర్ణ యించుకొని ఆమెదం తెలి పారు. దీంతో ఇప్పటికే కొన్ని మండలాలలో విగ్రహాలను నెలకొల్పడం జరిగింది. అంబేద్కర్ జన్మదినం నాటికి విగ్రహాలు ఏర్పాటే లక్ష్యంగా విగ్రహాలు తయారీని వేగవంతంగా చేస్తున్నారు.

ప్రతిభకు పట్టం కట్టేందుకే పురస్కారాలు

పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ రాజ శిఖామణి



పురస్కార గ్రహీతలతో ప్రిన్సిపాల్ రాజశిఖామణి

విజయనగరం, న్యూస్‌లీడర్ : ప్రతిభకు పట్టం కట్టేందుకే పురస్కారాలు దోహదపడతాయని పోలీస్‌శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ రాజశిఖామణి అన్నారు. ఎలయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో లార్వెన్స్ పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి ఉగాది పురస్కార ప్రదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతీ ఒక్కరిలో సహజసిద్ధంగా శక్తి సామర్థ్యాలు ఉంటాయని, వాటిని వెలికితీయాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో విభిన్న రంగాలలో ప్రతిభ కనబరుస్తున్న 26 మందికి పిటిసి ప్రిన్సిపాల్ రాజశిఖామణి, ఎలయన్స్‌క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, కేబినెట్ సెక్రటరీ పిన్నింటి సూర్యనారాయణ, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బవిరెడ్డి శివప్రసాదరెడ్డి, శుభకర సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పులిపాటి రామారావు ఉగాది పురస్కారాలను ప్రదానం చేసారు. మృదంగ విద్వాంసురాలు డాక్టర్ మండపాక నాగలక్ష్మి, వయోలిన్ విద్వాంసురాలు కె.విజయలక్ష్మి, ట్రాఫిక్ డీఎస్పీ ఎల్ రాజేశ్వరరావు, ధార్మికవేత్త దాట్ల విజయరామరాజు, భాషా పరిరక్షణకు గాను డాక్టర్ స్వప్నహైందవి, తెలుగు సాహిత్యం నుండి మేడూరి సూర్యసత్య నారాయణమూర్తి, గార రంగనాథం, బొంతలకోటి శంకరరావు, తుంబలి శివాజీ, వంజరాపు శేషు, దూరి వెంకటరావు, ఇంద్రజాలికులు సి.హెచ్.శ్యామ్, శ్రీనివాస పండిట్, ఎస్.కె. సలీమ్, భరతనాట్యం విభాగంలో ఎం.సురేష్(తిరుపతి), ఎం.మానసజ్యోతి, తడవర్తి కుసుమిత, కె.వి.ఎస్. మోహనిక, అవధాని మరడాన శ్రీనివాసరావు, సేవారంగం నుండి జట్టు ట్రస్ట్(నూకం నాయుడు), గోల్డెన్ హెరిటేజ్ ఆఫ్ విజయనగరం(కె.ఆర్.కె. రాజు), మహిళల విభాగం నుండి మాచేపల్లి ఆశాజ్యోతి, ఎం.సుభద్రాదేవి, బాల సాహిత్యం నుండి బెలగాం భీమేశ్వరరావు, సోషల్ మీడియా విభాగం నుండి కె.విమలారాణి, సైకాలజిస్టు గోటేటి హిమబిందు పురస్కారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లార్వెన్స్ పాఠశాల డైరక్టర్లు మంచుకొండ అప్పలరాజు, రవ్వా శ్రీనివాసరావు, రామకృష్ణ, గోపాల్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని ఎలిశెట్టి ప్రమోద తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

సీతంపేట న్యూస్‌లీడర్. మద్యం సేవించి విధుల్లో ఉన్న సీతంపేట మండలం చినబగ్గ ఆశ్రమ పాఠశాలకు చెందిన సీహెచ్ సంఘం దొరకు, భామిని ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు గత కొంతకాలంగా సెలవు దరఖాస్తు లేకుండా విధులకు హాజరు కానందుకు పీఓ. షోకాజ్ నోటీసులు పంపించారు.

కంప్యూటర్లు ప్రారంభం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : శ్రీ శారద మహిళా సమాజానికి గౌరవ అధ్యక్షురాలు ఎం. పద్మావల్లి 5కంప్యూటర్లు, 15కుర్చీలు, టేబుళ్లను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో శ్రీశారద మహిళా సంఘం వైస్ ప్రెసిడెంట్ పి.గిరిజా సుందరితో పాటు సభ్యులు పాల్గొన్నారు

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం
గురువారం 22-3-2018

జగన్, పవన్ బీజేపీ కోవర్టులుగా వ్యవహరిస్తున్నారు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :

వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇద్దరూ వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే బీజేపీ కోవర్టులుగా పనిచేస్తున్నారనే విషయం స్పష్టమవుతుందని ఉత్తరాంధ్ర నాయకత్వ శిక్షణా శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. జగన్, పవన్ బీజేపీ నాయకులు అంతా ఒకే విధంగా మాట్లాడుతున్నారు ఈ ముగ్గురికి స్క్రిప్ట్‌ను అందిస్తున్నది, సలహాలిస్తున్నది ప్రశాంత్ కిషోరేనని ప్రజలు చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రత్యేక హెూదా, విభజన హామీలను సాధించడానికి పోరాటానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబును ఈ మూడుపార్టీలు టార్గెట్ చేసుకుని మాట్లాడడం ఎంతమాత్రం తగదని ప్రజలు ఈ విషయాన్ని




సమావేశంలో మాట్లాడుతున్న కలిశెట్టి

గమనిస్తున్నారని ఆయనవ్యాఖ్యానించారు. పవన్‌కళ్యాణ్ వ్యవహారం చూస్తుంటే పూటకో మాట, రోజుకో తీరులా వుందని రాజకీయ అవగాహన లేని వాఖ్యలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.

చిరంజీవి, పవన్‌పై టీడీపీ ఎంపీ సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ:



చిరంజీవి, పవన్‌కల్యాణ్‌పై తెలుగుదేశం పార్టీకి చెందిన విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఢిల్లీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... చిరంజీవిది పోస్ట్‌పెయిడ్ పార్టీ.., పవన్‌ది ప్రీపెయిడ్ పార్టీ అన్నారు. విభజన సమయంలో అన్న చిరంజీవిని ప్రశ్నించలేని పవన్‌కల్యాణ్... చంద్రబాబుపై విమర్శలు చేయడం సరికాదన్నారు. బీజేపీకి పోయే కాలం వచ్చిందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి బుద్ధి చెబుతారన్నారు. ప్రతి రాష్ట్రంలో అధికారంలోకి రావాలని బీజేపీ భావిస్తోందన్నారు. అలాగే సభను ఆర్డర్‌లో పెట్టాల్సిన బాధ్యత స్పీకర్‌దేనని నాని అన్నారు. అవిశ్వాసంపై చర్చించాలనే ఉద్దేశం కేంద్రానికి లేదని ఎంపీ అన్నారు.

జగన్ మాదిరి ఉత్తరకుమార ప్రగల్భాలు పలకలేదు: చీఫ్ విప్

అమరావతి:



జగన్‌కి కానీ పవన్‌కి కానీ, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, కేంద్రం ఇచ్చిన హామీలు నెరవేర్చాలనే ఉద్దేశ్యం లేదని చీఫ్‌విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. "భారతంలో 100 మంది కౌరవులు.. 5 పాండవులు ఉంటారు.. వారి మీదకి ఎవరైనా దండెత్తితే మేము 105 మంది అని చెప్తారు.అలాగే ఇప్పుడు మన 5 కోట్లమంది ఆంధ్రుల అందరి కోరిక ప్రత్యేక హెూదా.. అందరూ ఒకేమాట మీద పోవాలి.. అందుకు భిన్నంగా వ్యవహరిస్తే చరిత్రహీనులవుతారన్నారు. మేము 4 ఏళ్ళు వేచిచూశాం.. మాకు ఓపిక నశించింది.. మొదట మా మంత్రులు రాజీనామా చేశారు.. తర్వాత ఎన్డీఏ నుంచి తప్పుకున్నాము. అంతేకానీ జగన్ మాదిరి ఉత్తరకుమార ప్రగల్భాలు పలకలేదు. కేసుల మాఫీ కోసం ఆస్తుల రక్షణ కోసం జగన్ ప్రధాని ముందు మోకరిల్లారని" ఎద్దేవ చేశారు. ఈ రోజు సాక్షి పేపర్ మొదటి పేజీని చంద్రబాబు ని విమర్శించదానికే కేటాయించారన్నారు. లోకేష్‌పై అవినీతి ఆరోపణలు చేయడం అధర్మమన్నారు. దేశంలో ఆస్తులు ప్రకటించింది సిఎం చంద్రబాబు ఒక్కడేనన్నారు. 2013 లో ఆంధ్రప్రదేశ్ అవినీతి లో మొదటి స్థానం లో ఉంది. కానీ ఇప్పుడు 19వ స్థానంలో ఉంది.చంద్రబాబు ఆధ్వర్యంలో అవినీతి రహిత రాష్ట్రం ఏర్పడుతుందని ఆశభావం వ్యక్తం చేశారు. జగన్ మాదిరి తండ్రిని అడ్డం పెట్టుకొని లోకేష్ లక్షల కోట్లు గడించలేదన్నారు.

రచ్చకెక్కిన వివాదాస్పద ఎంపీ పెళ్లి

వివాదాస్పద ఎంపీ శశికళ పుష్పపెళ్లి వివాదం రచ్చకెక్కింది. ఆమె పెళ్లి చేసుకోనున్న రామస్వామిపై మొదటి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. అన్నాడీఎంకే వివాదాస్పద ఎంపీ శశికళ పుష్ప రామస్వామి అనే వ్యక్తిని వివాహం చేసుకునేందుకు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నెల 26న వీరి వివాహం ఢిల్లీలో జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం రామస్వామి మొదటి భార్య తెరమీదకు వచ్చారు. మదురై మహాలింగ పట్టికి చెందిన తనకు, రామస్వామితో 2014లో వివాహం జరిగిందని మంగళవారం విలేకర్లకు



వెల్లడించింది. అందుకు తగిన ఆధారాలను, తన బిడ్డతో పాటు ఉన్న చిత్రాన్ని చూపింది. దీని గురించి పోలీసులు విచారణ జరుపుతున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:

స్థానిక జీవీఎంసీ 40 వార్డు నరేంద్రనగర్ సమీపములో సీసీ రోడ్, గెడ్డ రిటైనింగ్ వాల్ మరమత్తులు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం బుధవారం జరిగింది. జీవీఎంసీ నిధులుతో ఈ నిర్మాణ పనులకు సుమారు రూ " 18లక్షలతో 180 మీటర్ల విస్తీర్ణంలో ఈ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తామని ఏ ఈ గుప్తా సందర్భంగా తెలిపారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి శంకుస్థాపనను ప్రారభించారు.ఈ కార్యక్రమంలో వార్డు బీజేపీ అధ్యక్షుడు కాళ్ళ ఆదిబాబు, పివిఎస్ రాజు, ఆర్.మాణిక్యం, చంద్రశేఖర్, రామారావు, వార్డ్ బీజేపీ మహిళా అధ్యక్షురాలు మాణిక్యమ్మ,



సావిత్రమ్మ, ఉమాదేవి, శారద జన్మభూమి కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

అకట... నీటికి కటకట

(మొదటిపేజీ తరువాయి)

తాటిపూడి, రైవాడ, ముడసర్లోవ, గంభీరం తదితర నీటి ప్రాజెక్ట్‌లపై ఆధారపడి నీటి అవసరాలు తీర్చుకుంటోంది.అయితే ఆయా ప్రాజెక్టులు ద్వారా ప్రస్తుతం లభ్యమౌతున్న నీరు కొన్ని ప్రాంతాల్లో సమృద్ధిగా వున్న మరికొన్ని శివారు ప్రాంత ప్రజలకు మాత్రం ఏమాత్రం ఊరటనీయలేకపోతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఎండలు తీవ్రతరం కావడంతో పాటు, భూగర్భ జలాలు అంతరించిపోతున్న నేపథ్యంలో ఇప్పటికే ముడసర్లోవ, గంభీరం వంటి ప్రాజెక్ట్‌ల్లో నీటి మట్టాలు తగ్గాయి. మరో వైపు తాటిపూడి జలాలు విడుదల కాలేదు. దీంతో ఆదిలోనే నీటి కోసం జనంకు అవస్థలు తప్పడం లేదు. నీటి లభ్యత తగ్గుముఖం పట్టడంతో పలు ప్రాంతాల్లో జీవీఎంసీ ద్వారా సరఫరా అవుతున్న కొళాయి నీరు సైతం సక్రమంగా అందడం లేదని తెలుస్తోంది. కొళాయి నీరు సరఫరా సమయాన్ని కుదించడంతో పాటు, పలు ప్రాంతాల్లో కొళాయి నీటి నుంచి చెత్తాచెదారం, ఇసుక వస్తోందంటూ ఆయా ప్రాంత వాసులు వాపోతున్నారు. దీంతో వేరే దారిలేక ఆయా ప్రాంత వాసులు నీటి వడగట్టి తాగాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇక పలు మురికివాడలు, శివార ప్రాంతాల్లో సమస్యలు అంత ఇంత కాదు. నీటి కోసం నానా పాట్లు పడుతున్నారు. నగరంలోని మధురవాడ, కొమ్మాది, హనుమంతవాక,ఇసుకతోట, ఆరిలోవ, పెందుర్తి, గాజువాక, అనకాపల్లి తదితర ప్రాంతాలుతో పాటు నగర నడిబొడ్డున కూడా నీటి కోసం ప్రజలకు ఈతబాధలు తప్పడం లేదు.. పారుగు సేవకు మున్సిపల్ ట్యాంకర్లు జీవీఎంసీ పరిధిలో ప్రజల నీటి అవసరాలు తీర్చేందుకు గాను జీవీఎంసీ నీటిసరఫరా విభాగం ట్యాంకర్లు ద్వారా అందిస్తున్న నీరు సైతం సక్రమంగా సరఫరా కావడం లేదన్న ఆరోపణలున్నాయి. పలు ప్రాంతాల్లో ట్యాంకర్లు పూర్తిస్థాయిలో నీరందించకుండానే తూతుమంత్రంగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. వేసవిదృష్ట్యా 22 అదనపు వాటర్ ట్యాంకర్లు ద్వారా 113 ట్రిప్పులు మంచినీటిని సరఫరా చేస్తున్నామంటూ అధికారులు చెబుతున్నప్పటికీ ఆయా ట్యాంకర్లు ఎక్కడకు వెళ్తున్నాయో అన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. పలువురు జీవీఎంసీ నీటి సరఫరా విభాగం అధికారులు, సిబ్బంది లోపభూయిష్టంగా వ్యవహరిస్తూ ప్రజలకు ట్యాంకర్లు ద్వారా అందించాల్సిన నీటిని సైతం పక్కదోవ పట్టిస్తున్నట్టు విమర్శలున్నాయి. నగరంలో రియల్‌ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పలు భవన నిర్మాణాల అవసరాలు కోసం లోపయికారిగా దారిమళ్లించి ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నట్టు ఆరోపణలొస్తున్నాయి.పలుకుబడికలిగిన వ్యక్తులకు, రాజకీయ నాయకులకు ఎప్పుడు కావాలంటే అప్పుడు అందచేస్తుండడం గమనార్హం. మరో వైపు సరఫరా అవుతున్న నీటి ట్యాంకర్లుపై కప్పు కూడా సరిగ్గా వేయకపోవడంతో ట్యాంకర్‌లో సగం నీరు రోడ్లుపైనే వెదజల్లుతూ ట్యాంకర్లో వున్న కొద్దోగొప్పో నీటిని మాత్రమే ఆయా కాలనీల్లో వుండే జనానికి అందిస్తుండడం గమనార్హం. ఫలితంగా ఉన్నతాధికారులు వాటర్ ట్యాంకర్లు సంఖ్య, ట్రిప్పులను పెంచినా, ఆ నీరంతా ప్రజలకు చిత్తశుద్ధితో అందిస్తున్నారా? లేదా? అన్నది పర్యవేక్షించే వారే కరువయ్యారు. పలు చోట్ల కొళాయి నీటి సరఫరా పైపులు సైతం లీకులు పడి రోడ్లుపైనే వృధాగా పోతుండడం ఆ విభాగం అధికారుల నిర్లక్ష్యానికి ప్రత్యక్ష సాక్ష్యం.

సమ్మర్ యాక్షన్ ప్లాన్‌కు రూ.3 కోట్లు

వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా నగరంలో 3 కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఈ నిధులతో బోరుబావులు మరమ్మత్తులు,నూతనంగా ఏర్పాటు తదితరాలు కోసం వినియోగిస్తున్నట్టు చెబుతున్నారు. అయితే వేసవి ఆరంభం అయిన తరువాత ప్లాన్ అమలు చేయడం పై కూడా పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నగరంలో అనేక ప్రాంతాల్లో బోరుబావులు చుక్క నీరివ్వకుండా దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. మరో వైపు భూగర్భ జలాలు అడగంటిపోతున్న నేపథ్యంలో పలు బోర్లు ఎంతకొట్టినా నీరు పైకి రావడం లేదు. దీంతో ప్రజలు నీటి కోసం నానా తంటాలు పడుతున్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ నిధులైనా సక్రమంగా వ్యయం చేసి నగర ప్రజలకు కాస్త గొంతుతడుపుతారా ? లేక వారు కడుపునిండా తాగి.. నగవాసుల దాహం కేకలు తృప్తిగా వింటారో ? వేచి చూడాలి మరి....!

వీళ్ళు లేకపోతే దేవుడి పెళ్లి జరగదట

(మొదటిపేజీ తరువాయి)

యాత్రలకు ఎటువంటి ఆటంకం కలుగకుండా తామంతా విధిగా దేవుని సేవకు సిద్ధంగా వున్నామని స్పష్టం చేస్తున్నారు. ఆలయంలో జరిగే దేవుని కార్యక్రమాలలో అపచారాలు చేసిన ఎటువంటి వ్యక్తులనైనా విడిచి పెట్టకూడదని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఒత్తిళ్ళకు తలొగ్గకుండా భక్తులు హుండీలో వేసే దక్షిణలతోనే తాము బ్రతుకు తున్నామని, అటువంటి స్వామి భక్తులు మనోభావాలను కాపాడి (భక్త ప్రహ్లాదునినీ సంరక్షించిన హిరణ్యకవిపుడిని శిక్షించిన ఉగ్రనరసింహునిలా ఇటు వంటి అపచారకులును విధుల నుంచి తొలగించాలని అనేక మంది కోరుతున్నారు.

ఇంత జరుగుతున్నా అటు ఆలయ అధికారులకు, వైదికులకు క్రిందిస్థాయి ఉద్యోగులకు కూడా స్వామి అంటే భయభక్తులు లేకుండా వున్నారని, భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తు దేవాదాయ శాఖ కమిషనర్ దీనిపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరితే శ్రీనివాసాచార్యులు లేకపోతే అసలు కళ్యాణం, చందనోత్సవం జరగదన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇటువంటి అపచారం చేసిన గొడవర్తి శ్రీనివాసాచార్యులు ద్వారా మాకు ఇస్తున్న స్వామి తీర్థ ప్రసాదాల వలన పుణ్యం రాకపోగా పాపం చుట్టుకుంటుందని కూడా వాపోతున్నారు. సింహాద్రి అప్పన్న తాము ఇలవేల్పుగా కొలిచే మహిమాన్విత స్వామి అని ఆయన ఆగ్రహానికి ఎంతటి వారైనా గురికాక తప్పదని, స్థానిక వైదిక పెద్దలు, భక్తులు అంటున్నారు.

మళ్లీ మరో అపచారం పౌర్ణమి వేడా ప్రదక్షిణ స్థలంలో ఉద్యోగి మూత్ర విసర్జన



సింహగిరిపై వైదికులు, ఉద్యోగులు చేస్తున్న అపచార నిర్వాకాలు రోజు రోజుకు ఒక్కొక్కటిగా బైట పడుతున్నాయి. మొన్న రాజభోగ సమయంలో గర్భగుడిలో అపచారం ఒకటైతే నేడు స్వామి గర్భగుడి వెనుక భాగంలో ఒక నాల్గవ తరగతి ఉద్యోగి మూత్ర విసర్జన చేసి మరో అపవాదును మూట కట్టుకున్నాడు. స్వామిగిరి ప్రదక్షణకు లక్షలాది మంది భక్తులు సింహగిరి చుట్టూ 32కిలో మీటర్ల మేర నడవ లేని వారికోసం , అప్పన్న గర్భగుడి చుట్టూ 32 సార్లు ప్రదక్షిణలు చేస్తే వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని, మోక్షం సిద్ధిస్తుందని భక్తుల విశ్వాసం. ఆ విశ్వాసాన్ని ఒక ఉద్యోగి అపహాస్యం చేశాడు. ఇందుకోసం దేవస్థానం నెలకొకసారి వచ్చే పౌర్ణమి రోజున కూడా 32 సార్లు తిరిగితే ఫలితం దక్కుతుందనే వైదిక వర్గాల సూచనల మేరకు ఈఓ రామచంద్రమోహన్ ఈ గిరిని ప్రవేశపెట్టారు. ఆ భక్తుల మనోభావాలను నేడు మరో ఉద్యోగి కంపు చేసేశాడు. అంతేకాదు ఒకసారి రెండుసార్లు కాదు, ఎప్పుడూ అక్కడే మూత్ర విసర్జన చేస్తూ వుంటాడని చెప్పుకుంటున్నారు. దీనిని గుర్తించిన భక్తులు ఫొటో తీసి మీడియాకి పంపించారు. దీనితో పాటు ఈయన వెనుక రాష్ట్రమంత్రి వున్నారని ఇంతటి అపవిత్రం చేసిన ఈ నాల్గవ తరగతి ఉద్యోగి కూడా సింహగిరిపై జులుం ప్రదర్శిస్తూ ఉంటాడని దేవాలయ సిబ్బందే చెబుతున్నారు. ఇన్ని అపచారాలు జరుగుతున్నా ఈ మూత్ర విసర్జనను కూడా ఈఓ నిర్లక్ష్యంగానే కొట్టిపారేస్తారా? అపచారంగా గుర్తించి చర్య తీసుకుంటారా? ఆ పాపాంలో తాను కూడా పాలు పంచుకుంటారా అన్నది చూడాల్సి వుంది.

త్వరలో హెచ్1-బీ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

వీసాలతో అమెరికాలోని కంపెనీలు భారత్, చైనా లాంటి దేశాల నుంచి టెక్నాలజీ నిపుణులను వేల సంఖ్యలో నియమించుకుంటు న్నాయి. హెచ్1-బీ తాజా దరఖాస్తులు 2019 ఆర్థిక సంవత్సరం కోసం తీసుకుంటు న్నారు. 2019 సంవత్సరానికి ప్రీమియం ప్రాసెసింగ్ రద్దు చేస్తున్నామని, అయితే ఈ ఏడాదికి సంబంధించి 2018 సెప్టెంబరు 10 వరకు ప్రీమియం ప్రాసెసింగ్‌ను కొనసాగించనున్నట్లు తెలిపింది. ఈ ప్రీమియం ప్రాసెసింగ్‌కు సంబం ధించి ఎలాంటి మార్పులు చేర్పులు ఉన్నా ప్రజలకు సమాచారం ఇస్తామని యూఎస్‌సీఐఎస్ స్పష్టం చేసింది. హెచ్1-బీ వీసా దరఖాస్తుల పరిశీలన సమయం తగ్గించేందుకే తాత్కాలికంగా ప్రీమియం ప్రాసెసింగ్‌ను నిలిపేస్తున్నామని వెల్లడించింది. గత కొన్నేళ్లుగా ప్రీమియం ప్రాసెసింగ్ దరఖాస్తులు ఎక్కువగా వస్తుండడంతో సాధారణ దరఖాస్తులు సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉండిపోతున్నాయని, వాటి పరిశీలన సమయం తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఏటా 65వేల హెచ్1-బీ వీసాలు జారీ చేస్తారు. యూఎస్‌సీఐఎస్ వివరాల ప్రకారం 2007 నుంచి 2017 సంవత్సరాల మధ్య హెచ్1-బీ వీసాల కోసం భారతీయులు అత్యధికంగా 2.2మిలియన్ల దరఖా స్తులు దాఖలు చేశారు. 3లక్షలకు పైగా దరఖాస్తులతో చైనా తర్వాతి స్థానంలో ఉంది.

ఎస్‌సీఆర్‌డబ్ల్యుఏ డైరీ ఆవిష్కరణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:



స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యక్రమాలను పోలీస్ కమిషనర్ యోగానంద్ అభినందించారు. బుధవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో సిపి యోగానంద్‌కు అసోసియేషన్ సభ్యులు ఉగాది డైరీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ఒత్తిడి తో పనిచేసే జర్నలిస్టులు సమయాన్ని కేటాయించుకొని అసోసియేషన్ ద్వారా తమకు వెల్ఫేర్ అందించుకోవడంతో పాటు సేవాపరమైన కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సహాయ కార్యదర్శి సత్య...మెంబర్లు అజయ్..విజయ్..అశోక్ రెడ్డి..వినోద్..శ్రీను..తదితరులు పాల్గొన్నారు.

మహిళ పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన వ్యక్తిపై కేసు నమోదు

ఎన్ఏడి: న్యూస్‌లీడర్:



మహిళ పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన వ్యక్తిపై ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీ కేసు నమోదు నమోదు చేసినట్లు ఎస్.సి, ఎస్.టి. సెల్ ఎ.సి.పి ప్రవీణ్ కుమార్ తెలిపారు. కేసుకు సంబంధించి వివరాలను మీడియాకు వెల్లడించారు. జివిఎంసి 40వ వార్డు పరిధి పార్వతి నగర్ ప్రాంతానికి చెందిన రాజమండ్రి పైడిరాజు (38) గత నెల 9 వ తేదిన అదే ప్రాంతానికి చెందిన ఓ మహిళ బాత్రూంలో స్నానం చేస్తున్న సమయంలో తన సెల్‌ఫోన్‌లో చిత్రీకరించాడు. అతడిని గమనించిన మహిళ గట్టిగా కేకలు వేయడంతో ఆమె కుటుంబికులు అతడిని నిలదీశారు. దీంతో ఆ మహిళ తనపై అసభ్య కరంగా ప్రవర్తించి తాను స్నానం చేస్తున్న సమయంలో వీడియో తీయడమే కాక తనను కులం పేరుతో దూషించాడని ఎయిర్‌పోర్టు స్టేషన్‌లో గతంలో ఫిర్యాదు చేసింది. అయితే కేసు ఎస్.సి, ఎస్.టి. సెల్ పరిధిలోకి రావటంతో సి.పి. అదేశాలమేరకు గాజువాక ఎసిపి ప్రవీణ్‌కుమార్ కేసు దర్యాప్తు చేపట్టారు. నింధితుడు తన సెల్‌లో చిత్రాలు తొలగించడంతో పోలీసులు నిందితుడి సెల్‌ను బ్యాకాప్ చేసి చిత్రాలను పరిశీలించారు. నేరం రుజువు కావడంతో పైడిరాజును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సమవేశంలో ఎయిర్‌పోర్ట్ సి.ఐ మళ్ల శేషు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో సీఎం చంద్రబాబు కుటుంబం



తిరుమల:

తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. భార్య భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్, వియ్యంకుడు నందమూరి బాలకృష్ణతో కలిసి ఆలయ మహాద్వారం వద్దకు చేరుకున్న చంద్రబాబుకు అర్చకులు ఇస్తకఫాల్ స్వాగతం పలికారు. అనంతరం వారు వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 నుంచి స్వామివారి దర్శనానికి వెళ్లారు. చంద్రబాబునాయుడు కుటుంబంతో సహా మంగళవారం రాత్రే తిరుమలకు చేరుకున్నారు. ఈరోజు మనవడు దేవాన్ష్ పుట్టినరోజు కావడంతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవారి భక్తకోటికి ఒకరోజు అన్న ప్రసాదాల వితరణకు అయ్యే ఖర్చు మొత్తం రూ.26లక్షలను దేవాన్ష్ పేరిట తితిదే విరాళంగా అందించనున్నారు.

21న హజ్రత్ ఖ్వాజా గరీబ్ చాదర్ చందనోత్స వేడుకలు



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: హజ్రత్ ఖ్వాజా గరీబ్ "చాదర్ "చందనోత్స వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు వైసిపి నగర ప్రచారకమిటి అధ్యక్షులు బర్కత్ అలీ తెలియజేశారు. ఈమేరకు జివిఎంసి 40వ వార్డు పరిధి పంజాబ్ హోటల్ కూడలి జి.ఎన్. మెన్షన్ వద్ద ఛాదర్ వేడుకలు నిర్వహిస్తు నమన్నారు. వేడుకల్లో బాగంగా ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో తక్రిర్ "శాంతి సందేశం కార్య క్రమం ఉంటుందని అనంతరం విశాఖ జిల్లాకు చెందిన మదర్ సాలో విద్యనభ్యసిస్తున్న సుమారు 700 విద్యార్థులకు మరియు భక్తు లకు దావత్ "అన్న సమారాధన నిర్వహిస్తామని కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు హాజర్ కావాలని ఈసందర్భంగా ఆయన కోరారు.

చలివేంద్రం ప్రారంభం



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:

కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఎన్ఏడీ ట్రాఫిక్ బెెట్ పోస్టు నందు ప్రారంభించారు . ఈ జంక్షన్ లో ట్రాఫిక్ అధికముగా ఉండటం అది కూడా ద్విచక్ర వాహనదారులు ,పాదాచారులు అధికముగా ఉన్న ఈప్రాంతంలో ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆయన ఆయన తెలిపారు. మార్చి నెలలోనే ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇంకా మే నెలలో ఎండల ప్రభావం ఎలా ఉంటుందోననే ఆందోళన నెలకొంది. ఉదయం ఆరు గంటలకు ఉదయిస్తున్న భానుడు ఏడు అయిందంటే మంట పుట్టిస్తున్నాడు. ఉదయం నుంచి మొదలవుతున్న వేడి సెగలు సాయంత్రం కూడా తగ్గడం లేదు. పగటి పూట ప్రయాణం తగ్గిపోయింది. వారం రోజులుగా పెరుగు తున్న ఉష్ణోగ్రత, వడగాల్పుల తీవ్రత పెరిగింది. ఇటీవల కొంత మబ్బులు పట్టడం ఎండవేడిమి తగ్గినా.. ఉక్కపోత ఎప్పటిలాగే ఉంది. జిల్లాలో ఉష్ణోగ్రతల ప్రభావం, వలన ప్రజలు అప్రమత్తముగా ఉండాలన్నారు . ఈ చలివేంద్ర ప్రారంభోత్సవంలో భాగంగా మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్‌పై నుండి జారిపడి యువకుడి మృతి

ఎన్ఏడి: న్యూస్‌లీడర్:



అపార్ట్‌మెంట్‌పై నుండి ప్రమాదవశాత్తు జారీపడి యువకుడి మృతి చెందిన ఘటన జివిఎంసి 40వ వార్డు పరిది బిర్లా కూడలి వద్ద చోటు చేసుకుంది. ప్రమాదానికి సంబందించి మృతుని కుటింబీకులు, ఎయిర్ పోర్ట్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక శివనగర్ ప్రాంతానికి చెందిన మిరియాల జగన్ (25) భార్య శ్యామల, తల్లి రమణమ్మతో శివనగర్‌లో నివాసముంటున్నాడు. జగన్ వృత్తిరీత్యా ప్లంబింగ్ పనులు చేస్తువుంటాడు. ఎప్పటిలాగే పనిమీద బిర్లా కూడలి వద్ద ఒక అపార్టుమెంట్‌కు సోమవారం పైప్ లైన్ పనిచేసేందుకు వెళ్ళాడు. సాయంత్రం 4 గంటల సమయంలో అపార్టుమెంట్‌పై నుండి బాద తాడుపై పైపు లైన్ పని చేస్తున్నాడు. ఈక్రమంలో ప్రమాద వశాత్తు జారీ కిందన పడిపోవడంతో తలకి తీవ్రగాయాలు కావటంతో తోటి కార్మికులు సమీప ఆస్పత్రికి తీసుకు వెళ్లారు. అయితే అప్పటికే అతడి పరిస్థితి విషమించడంతో కెజిహెచ్‌కు తరలించారు. కెజిహెచ్‌లో చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎయిర్‌పోర్ట్ పొలీసులు ఘటన స్థలానికి చేరుకోని వివరాలు సేకరించారు. సి.ఐ మళ్ల శేషు ఆధ్వర్యంలో ఎస్.ఐ నాగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

23న జీవీఎంసీ కల్యాణ మండపాల నిర్వహణకు వేలం

ఎన్ఏడి: న్యూస్‌లీడర్:

జీవీఎంసీ జోన్-4 పరిదిలో ఉన్న షాప్‌లు కల్యాణ మండపాల నిర్వహణకు సంబందించి ఈనెల 23న శుక్రవారం ఉదయం 11 గంటలకు జ్ఞానపురం వద్దనున్న జివిఎంసి జోన్-4 కార్యలయంలో వేలం పాట నిర్వహించనునట్లు జోన్-4 ఎస్.రమణమూర్తి తెలియ జేశారు. తాటిచెట్లపాలెం వద్ద మార్కెట్, గుల్లలపాలెం షాపింగ్ కాంప్లెక్స్, సంజీవయ్య కాలనిలో షాపింగ్‌కాంప్లెక్స్, ఎ.కె.సి. కల్యా ణమండపం, జనత కళ్యణ మండపం, గుడివాడ అప్పన్న కళ్యణ మండపానికి సంబందించి వేలంపాట నిర్వహిస్తున్నామని ఆసక్తి కలిగినవారు హాజరు కావాలని ఆయన కోరారు.

గుండెపోటుతో ఆర్టీసీ డ్రైవర్ మృతి

పిడుగురాళ్ల: గుండెపోటుతో ఆర్టీసీ బస్సు డ్రైవర్ మృతిచెందిన సంఘటన గుంటూరు జిల్లా పిడుగురాళ్ల మండలం జోలకళ్లు వద్ద చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం ఓ ఆర్టీసీ బస్సు పిడుగురాళ్ల నుంచి కారంపూడి వెళ్లోంది. జోలకళ్లు వద్దకు రాగానే డ్రైవర్‌కు గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడు. దీంతో బస్సు అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ మృతిచెందగా 10మంది ప్రయాణికులు గాయపడ్డారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్

వీరిద్దరి చూపు అటే...!

సినిమా ఫంక్షన్స్ అంటే ఇప్పటివరకూ హైద్రాబాద్ మాత్రమే. రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడిన తర్వాత.. ఏపీలో కూడా సినిమా వేడుకలు జరుగుతున్నాయి కానీ.. అడపాదడపా మాత్రమే. ముఖ్యంగా పెద్ద హీరోలు వరుసగా తమ ఫంక్షన్స్ ను ఏపీలో చేయడం అంతగా కనిపించలేదు. కానీ 2018లో మాత్రం ట్రెండ్ మారుతున్నట్లుగా కనిపిస్తోంది. సమ్మర్ కి వస్తున్న భారీ బడ్జెట్ టాలీవుడ్ మూవీస్ అన్నీ విశాఖ వైపే చూస్తున్నాయి. మహేష్ బాబు మూవీ భరత్ అనే నేను ప్రీ రిలీజ్ ఈవెంట్ ను కూడా విశాఖలోనే నిర్వహించనున్నారట. ఏప్రిల్7న ఈ వేడుకను ప్లాన్ చేయగా.. ఇప్పటికే లోకల్ అధికారుల నుంచి పర్మిషన్స్ కూడా తీసేసు కున్నారని తెలుస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత.. ఆంధ్రప్రదేశ్ లో మహేష్ బాబు మూవీ ఈవెంట్ ను నిర్వహించడం ఇదే తొలి సారి కావడంతో.. భారీ ఎత్తున జనాలు అటెండ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అంచనాలు ఉన్నాయి.

విశాఖపట్నం

గురువారం 22-3-2018




మరో ప్రయాణానికి
బాహుబలి-2 రెడీ

ప్రస్తుతం బాలీవుడ్ సినిమాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి ఆదరణ దక్కుతోంది. ఈ ఐదేళ్లలో ఇండియన్ సినిమాలు హాలీవుడ్ స్థాయికి చేరడం చాలా స్పెషల్ అని చెప్పాలి. ఒక సినిమా తరువాత మరొకటి విదేశీయులను ఆకట్టుకోవడంలో సక్సెస్ అవుతున్నాయి. ముఖ్యంగా దంగల్ సినిమా చైనా లో సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఆసినిమా అక్కడి రికార్డులతో ఇండియాలోనే కలెక్షన్స్ పరంగా అతిపెద్ద సినిమాగా నిలించింది.

ఆ సినిమా 195 మిలియన్ల డాలర్లను అందుకుంది. అయితే మన బాహుబలి సినిమా కూడా భారతదేశమంతా బాక్స్ ఆఫీస్ కలెక్షన్స్ తో సునామీని స ృష్టించిన సంగతి తెలిసిందే. ఆ సినిమా పార్ట్ 1 చైనాలో 123 మిలియన్ల డాలర్లను అందుకుంది. ఇక సెకండ్ పార్ట్ బాహుబలిని కూడా చైనాలో రిలీజ్ చేయాలనీ గత కొంత కాలంగా ఆర్కా మీడియా వారు చాలా ప్రయత్నాలు చేశారు. అయితే సెన్సార్ పనుల ఆలస్యం వలన అప్పుడు రిలీజ్ కాలేదు. ఫైనల్ గా ఇప్పుడు సెన్సార్ పనులు పూర్తవ్వడంతో చైనాలో బాహుబలి – ది కంక్లూజన్ తన బాక్సాఫీస్ ప్రయాణానికి సిద్దపడుతోంది.

ఇ–స్టార్స్ మీడియా వారు సినిమాను చైనాలో రిలీజ్ చేస్తున్నారు. మరి బాహుబలి 2 దంగల్ రికార్డును బ్రేక్ చేస్తుందో లేదో చూడాలి. ఈ సినిమాతో పాటు సల్మాన్ ఖాన్ భజరంగి భాయి జాన్ ని కూడా చైనాలో రిలీజ్ చేసందుకు ఆ చిత్ర నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. ఎమోషన్ ని ఎక్కువగా ఇష్టపడే చైనా సినీ జనాలకు ఆ సినిమా కచ్చితంగా నచ్చుతుందని చెప్పవచ్చు.

గోపీచంద్ మైండ్ గేమ్



మాస్ సినిమాల నుంచి క్లాస్ కు మారదామని అనుకున్న రెండు సార్లు (మొగుడు, జిల్) గోపీచంద్ కోరిక నెరవేరలేదు. అలా అని రొడ్డ కొట్టుడు మాస్ ను ఎవ్వరూ చూడడం లేదు. అందుకే మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్లలోనే కాస్త భిన్నమైన సినిమాలు చేయాలనుకుంటున్నాడు.

అందులో భాగంగానే కొత్త డైరక్టర్ చక్రవర్తితో కలిసి 'పంతం' అనే సినిమా చేస్తున్నాడు. కేకె రాధా మోహన్ నిర్మాత. ఈ సినిమా ఫస్ట్ లుక్ బయటకు వచ్చింది. వాస్తవానికి నిర్మాతకు గురువారం సెంటి మెంట్ కావడంతో అదే రోజు ఈ లుక్ ను విడుదల చేయాలనుకున్నారు.

కానీ ఫ్యాన్స్ అత్యుత్సాహంతో ఆ లుక్ కాస్తా వన్ డే ముందే బయటకు వచ్చేసింది. ప్రసాద్ మూరెళ్ల, గోపీసుందర్, ఎఎస్ ప్రకాష్ లాంటి స్టార్ టెక్నీషియన్లు పనిచేస్తున్న ఈ సినిమా కాస్త డిఫరెంట్ మైండ్ గేమ్ వుంటుందని తెలుస్తోంది. ఈ పర్టిక్యులర్ పాయింట్, నెరేషన్ కారణంగా, ఈ సినిమా మిగిలిన యాక్షన్ ఎంటర్ టైనర్లకు భిన్నంగా వుంటుందని తెలుస్తోంది. ఫస్ట్ లుక్ లో గోపీచంద్ కూడా కాస్త డిఫరెంట్ గా కనిపిస్తున్నాడు ఫిజిక్ కాస్త ఛబ్బీగా వుంది. కొద్దిగా మాసిని గెడ్డంతో కాస్త డిఫరెంట్ గా కనిపిస్తున్నాడు. చూడాలి మరి ఈ పంతం సినిమా గోపీచంద్ కెరీర్ కు ఏ మేరకు హెల్ప్ అవుతుందో?



ఈ ముసుగు సుందరిని
గుర్తుపట్టారా?

మొహం మొత్తం బురఖా తరహాలో ముసుగు కప్పుకుని కళ్ళకు సైతం గాగుల్స్ పెట్టుకుని తానెవరో చెప్పుకోండి చూద్దాం అంటున్న బాలీవుడ్ హీరొయిన్ ని గుర్తు పట్టారా. ప్రభాస్ వీర ఫాన్స్ అయితే కనుక్కోవడానికి ఓ ఛాన్స్ ఉంది. ఎందుకంటే తమ హీరో పక్కన క్రేజీ యాక్షన్ మూవీలో నటిస్తున్న హీరొయిన్ కాబట్టి. తట్టేసిందా. అవును తను శ్రద్ధా కపూరే. హిందీ సినిమా బత్తి గుల్ మీటర్ చాలు షూటింగ్ కోసం హిమాచల్ ప్రదేశ్ – ఉత్తరాఖండ్ లో జర్నీలో ఉన్న తన ఫోటోను ఫాన్స్ కోసం షేర్ చేసుకుంది. మూడ్ చాలా అతీతంగా ఉంది అంటూ ఫోటోకు క్యాప్షన్ పెట్టిన శ్రద్ధా తనను ఎవరు గుర్తుపట్టకుండా ఈ ఏర్పాటు చేసుకుంది. షాహిద్ కపూర్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు టాయిలెట్ ద్వారా అందరి ప్రశంశలు అందుకున్న శ్రీనా రాయణ్ దర్శకత్వం వహించడం విశేషం. ఆగస్ట్ లో విడుదల ప్లాన్ చేసిన ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం చివరి స్టేజిలో చాలు

సామాన్యులను అధిక కరెంట్ బిల్లులతో మోతెక్కించే పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను టార్గెట్‌గా చేసుకుని రూపొందుతున్న ఈ మూవీలో షాహిద్ కపూర్ లాయర్ గా నటిస్తుండగా శ్రద్ధా కపూర్ ఆ దగా వల్ల నష్టపోయిన బాధితురాలిగా కనిపించబోతోంది. సాహోలో ప్రభాస్ సరసన యాక్షన్ కు ప్రాధాన్యం ఉన్న పాత్రను దక్కించుకున్న శ్రద్ధా కపూర్ ఇది తనకు పర్ఫెక్ట్ టాలీవుడ్ డెబ్యు అని బలంగా నమ్ముతోంది. 200 కోట్లకు పైగా భారీ బడ్జెట్ తో రూపొందుతోందని చెప్పబడుతున్న సాహో కీలకమైన షెడ్యూల్ కోసం దుబాయ్ వెళ్ళాల్సి ఉంది. విడుదల విషయంలో ఇంకా సందిగ్ధత నెలకొని ఉంది. షూటింగ్ చాలా బాలన్స్ ఉండటంతో పాటు సిజె వర్క్ కూడా చాలా అవసరం ఉండటంతో ఆలస్యం జరిగే అవకాశం ఉంది. యూనిట్ నుంచి దీనికి సంబంధించిన అప్ డేట్ రావాల్సి ఉంది. సాహోలో శ్రద్ధా కపూర్ పాత్ర గురించి విలన్ నీల్ నితీష్ ప్రత్యేకంగా ప్రశంశలు గుప్పించడం తన మీద అంచనాలు మరింత పెంచేస్తోంది.

బన్నీ రికార్డుల మోత



ఒక్కసారి ఫ్లాష్ బ్యాక్ లోకి వెళ్లి సరైనోడు విడుదల సమయంలో వచ్చిన రివ్యూస్ ని పబ్లిక్ రెస్పాన్స్ ని కనక గుర్తుకు తెచ్చుకుంటే యునానిమస్ గా బ్లాక్ బస్టర్ టాక్ రాలేదు అన్నది నిజం. అది మొదటి రెండు మూడు రోజుల మాట. ఆ తర్వాత సీన్ మొత్తం మారిపోయింది. దర్శకుడు బోయపాటి శీను తనకు మాస్ పల్స్ మీద ఎంత పట్టు ఉందో కలెక్షన్ రూపంలో ఋజువు చేసి చూపించాడు. అఫ్ కోర్స్ బన్నీ ఊర మాస్ అవతారం కూడా దీనికి బాగా దోహద పడింది. సరే మన తెలుగు హీరో కాబట్టి ఇలాంటి రికార్డులు సహజం అనుకోవచ్చు. కాని బన్నీ సినిమాలు ఇక్కడ కంటే హింది – మలయాళంలో రికార్డులు స ృష్టించడం ఎప్పుడూ ఆసక్తి రేపేదే. సరైనోడు హింది వెర్షన్ తాజాగా మరో అరుదైన రికార్డు తన సొంతం చేసుకుంది. ఇప్పటి దాకా యు ట్యూబ్ లో ఏ భార తీయ సినిమాకు దక్కని ఘనతను తన సొంతం చేసుకుంది.

ఇప్పటి దాకా ఈ సినిమాకు 145 మిలియన్ వ్యూస్ దక్కాయి. అంటే 14 కోట్ల 50 లక్షలకు పైగా ఈ వీడియో లింక్ ని ఓపెన్ చేసారన్న మాట. అంతే కాదు 5 లక్షల లైక్స్ దక్కిం చుకున్న తొలి ఇండియన్ మూవీగా కూడా సరై నోడు కొత్త ట్రెండ్ సెట్ చేసింది. అరగంట పాటు కత్తిరించి పాటలు లేకు ండా వదిలిన ఒక డబ్బింగ్ వెర్షన్ కు ఇంత ఆదరణ దక్కడం అంటే మాటలు కాదు. అదేంటి చరిత్ర సృష్టించిన ఎన్నో హింది సిని మాలు ఉండగా దీనికి మాత్రమే ఎందుకు లైక్స్ వస్తాయి అనే అనుమానం కలగొచ్చు. హింది సినిమా చరిత్రలో గొప్ప సినిమాలుగా చెప్పుకునే షోలే – దిల్వాలే దుల్హా నియా లేజా యేంగే – హం అప్ హై కౌన్ – మొగల్ ఎ ఆజాం లాంటివి యు ట్యూబ్ లో అధికా రికంగా ఉచితంగా చూసే వెసులుబాటు లేదు. అందుకే సరైనోడు లాంటి మాస్ సిని మాలకు ఇంత ఆదరణ దక్కు తోంది. అన్నట్టు బన్నీ రికా ర్డుల వేట దీనితోనే ఆగడం లేదు. డిజే కూడా 124 మిలియన్ వ్యూస్ తో తక్కువ టైం సరైనోడుని క్రాస్ చేసేం దుకు ఉరకలు వేస్తోంది.

మొత్తానికి రెండు వంద మిలియన్ వ్యూస్ సినిమాలు తన ఖాతాలో వేసుకున్న అల్లుఅర్జున్ ట్రాక్ రికార్డు చూస్తుంటే ఆశ్చర్యం కలగక మానదు. ఈ సినిమాలు అప్ లోడ్ చేస్తున్న గోల్డ్ మైన్స్ అనే ఛానల్ పేరుకు తగ్గట్టు సౌత్ సిని మాల డబ్బింగ్ లతోనే భారీ ఆదాయాన్ని వంటా గట్టుకుం టోంది. రాబోయే నా పేరు సూర్య మీద ఇంతకు మించి క్రేజ్ ఉంటుం దని ప్రత్యేకంగా చెప్పాలా.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**